ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




శుక్రవారం 14-8-2026 | Friday 14 August, 2026 | విజయవాడ Vijayawada | ➪ పేజీలు: 8 | ➪ వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 01 సంచిక: 202 | Vol.No 01 Issue No . 202 | www.visionandhra.in

## కళాకారులు దేశ సాంస్కృతిక వారసత్వానికి సంరక్షకులు




- సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్, అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 13: (విజన్ ఆంధ్ర)**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2024, 2025 సంవత్సరాలకు సంబంధించిన సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్, సంగీత నాటక అకాడమీ అవార్డులను గురువారం న్యూఢిల్లీలో ప్రముఖ కళాకారులకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, అవార్డులు అందుకున్న కళాకారులంతా కలిసి భారతదేశ వైవిధ్యభరితమైన సాంస్కృతిక చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్నారని అన్నారు. దేశంలోని కథలు, పాటలు, నృత్యాలు, పండుగలు, భాషలు, మాండలికాల ద్వారా శతాబ్దాలుగా పరిణామం చెందిన సాంస్కృతిక జ్ఞాపకాలను కళాకారులు సజీవంగా ఉంచుతున్నారని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి ప్రకృతితో లోతుగా ముడిపడి ఉందని ద్రౌపది ముర్ము అన్నారు. పక్షుల కిలకిలారావాలు, జలపాతాలు, చెట్లు, ఆకులు, మేఘాలు, నదుల నుంచి కళాకారులు నృత్యం, సంగీతానికి స్ఫూర్తి పొందుతున్నారని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ కళల గొప్ప బలమని పేర్కొన్నారు.

### గురు-శిష్య సంప్రదాయం కీలకం

భారతీయ కళారూపాల పరిరక్షణలో గురు-శిష్య సంప్రదాయం కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్రపతి తెలిపారు. వేగంగా మారుతున్న కాలంలో అనేక జానపద కళారూపాలు అంతరించిపోయే ప్రమాదం ఉందని, వాటి ఆనవాళ్లను భద్రపరచడంతో పాటు వాటిని తదుపరి తరాలకు సజీవంగా అందించేందుకు ప్రత్యేక కృషి అవసరమని అన్నారు.
ఈ దిశగా సంగీత నాటక అకాడమీ నిర్వహిస్తున్న 'కళా-దీక్ష'



కార్యక్రమం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. సీనియర్ కళాకారులు యువతరానికి తమ కళా నైపుణ్యాలను అందించేందుకు క్రమబద్ధమైన ప్రయత్నాలు చేయాలని పిలుపునిచ్చారు. జానపద, గిరిజన కళలు ప్రకృతితో మనిషికి ఉన్న గాఢమైన అనుబంధాన్ని ప్రతిబింబిస్తాయని రాష్ట్రపతి అన్నారు. సమాజ సామూహిక జ్ఞాపకాలను, చైతన్యాన్ని సహజంగా వ్యక్తీకరించే ఈ కళారూపాలు భారత సాంస్కృతిక గుర్తింపునకు కీలకమైన పునాదులని పేర్కొన్నారు. అవార్డులు అందుకున్న కళాకారులను అభినందిస్తూ, "భారతీయ సంప్రదాయ వారసులైన కళాకారులు దేశ సామూహిక స్మృతికి సంరక్షకులు, భవిష్యత్ దార్శనికతకు సృష్టికర్తలు" అని రాష్ట్రపతి పేర్కొన్నారు. సంగీత నాటక అకాడమీ భారతదేశ సాఫ్ట్ పవర్‌కు కీలక కేంద్రంగా నిలుస్తోందని ఆమె అన్నారు. భవిష్యత్తులోనూ భారత సాంస్కృతిక శక్తిని ప్రపంచానికి చాటడంలో అకాడమీ మరింత కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు.

## సోవా-రిగ్పా వైద్య సేవలకు
## డాక్టర్ పద్మ గుర్మెట్‌కు లడఖ్ పురస్కారం



**సంప్రదాయ వైద్య విధానం పరిరక్షణ, ప్రచారానికి విశిష్ట సేవలు.. 36 మంది ప్రముఖులకు సత్కారం**

**లేహ్, ఆగస్టు 13: (విజన్ ఆంధ్ర)**

లడఖ్‌లో సంప్రదాయ సోవా-రిగ్పా వైద్య విధానం పరిరక్షణ, ప్రచారం, అభివృద్ధికి విశిష్ట సేవలు అందించిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోవా-రిగ్పా డైరెక్టర్ డాక్టర్ పద్మ గుర్మెట్కు 2025 సంవత్సరానికి గాను లడఖ్ కేంద్రపాలిత ప్రాంత రాష్ట్ర పురస్కారం లభించింది. లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా పురస్కారాన్ని డాక్టర్ పద్మ గుర్మెట్‌కు ప్రదానం చేశారు. 2022 నుంచి 2025 వరకు వివిధ రంగాల్లో విశేష సేవలు, కృషి చేసిన 36 మంది ప్రముఖులను ఈ సందర్భంగా సత్కరించారు.
ఈ సందర్భంగా లెఫ్టినెంట్ గవర్నర్ మాట్లాడుతూ, అంకితభావం, నైపుణ్యం, సేవా స్ఫూర్తితో సమాజంపై సానుకూల ప్రభావం చూపిన వ్యక్తులను గుర్తించి ఈ పురస్కారాలతో గౌరవిస్తున్నామని తెలిపారు. యువత శ్రేష్ఠత సాధించే దిశగా కృషి చేస్తూ లడఖ్ సంక్షేమం, అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. డాక్టర్ పద్మ గుర్మెట్‌కు ఈ పురస్కారం లభించడం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోవా-రిగ్పాకు గర్వకారణమని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. లడఖ్ సంప్రదాయ జ్ఞాన సంపదలో కీలకమైన సోవా-రిగ్పా వైద్య విధానాన్ని పరిరక్షిస్తూ, దాని అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుందని తెలిపారు. డాక్టర్ పద్మ గుర్మెట్‌కు సంస్థ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. సోవా-రిగ్పా వైద్య విధానం అభివృద్ధి, పురోగతికి ఆమె చేస్తున్న సేవలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# రాజధానికి రాజమార్గం సీడ్ యాక్సెస్

- అమరావతి నిర్మాణంలో మొదటి మెట్టు
- ఐదు కాన్సెప్టులతో దేశం మెచ్చిన రాజధానిగా అమరావతి
- స్టీల్ బ్రిడ్జి, సీడ్ యాక్సెస్ రోడ్డును ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాయపూడిలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవన సముదాయం పరిశీలన










**అమరావతి, ఆగస్టు 13: (విజన్ ఆంధ్ర)**

సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభంతో రాజధాని అమరావతికి రాజమార్గం ఏర్పాటు అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో, అమరావతి నిర్మాణంలో ఇది మొదటి మెట్టు అని సీఎం స్పష్టం చేశారు. ఉండవల్లి వద్ద రాజధాని అమరావతిని విజయవాడ - మంగళగిరి - గుంటూరులతో కలిపే కలిపే ప్రధాన రహదారి సీడ్ యాక్సెస్ రోడ్డు ఈ-3ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. సీడ్ యాక్సెస్ రహదారిని అనుసంధానించేలా బకింగ్ హామ్ కాలువపై నిర్మించిన స్టీల్ బ్రిడ్జిలను కూడా సీఎం ప్రారంభించారు. వీటి ప్రారంభానికి సూచికగా ఉండవల్లి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రులు పి.నారాయణ, నాదెండ్ల మనోహర్‌లతో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాయపూడి నుంచి వెంకటపాలెం- పెనుమాక మీదుగా ఉండవల్లి వరకూ సీడ్ యాక్సెస్ రహదారిని సీఆర్డీఏ నిర్మించింది. స్టీల్ బ్రిడ్జిలను ప్రారంభించటంతో రాజధాని నగరానికి మెరుగైన కనెక్టివిటీ వచ్చినట్టైంది. మూడో దశలో మణిపాల్ ఆస్పత్రి సమీపంలో జాతీయ రహదారి 16కు అనుసంధానించేలా ప్రణాళిక చేశారు. దీనికి రూ.1,519 కోట్ల వ్యయం కానుంది. స్టీల్ బ్రిడ్జిలతో పాటు సీడ్ యాక్సెస్ రహదారిని సీఎం కాలినడకన తిరిగి ఆసాంతం పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ... "రాష్ట్రాభివృద్ధి విజన్‌కు అమరావతి నగర నిర్మాణం మొట్టమొదటి సక్సెస్. తెలుగు జాతి గర్వపడేలా ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ నిర్మాణం జరిగింది. విభజన తర్వాత రాష్ట్రం నష్ట పోయింది. రాజధాని కూడా లేకుండా పోయింది. 25 పార్లమెంటు స్థానాల్లో మధ్యలో ఉన్న గుంటూరు జిల్లాలో రాజధాని పెట్టాలని ఆనాడు సంకల్పించాం. విస్తృత చర్చల తర్వాత మాపై విశ్వాసంతో రైతులు రాజధాని నిర్మాణం కోసం ముందుకు వచ్చి భూములు ఇచ్చారు. రాష్ట్ర రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులందరికీ పాదాభివందనం చేస్తున్నాను. రైతులది త్యాగం కాదు స్ఫూర్తి. సింగపూర్ అమరావతి బృహత్ ప్రణాళికను ఉచితంగా ఇచ్చి సహకరించింది. గత పాలకులు ప్రజలతో పాటు సింగపూర్ ప్రతినిధులను కూడా వేధింపులకు గురిచేశారు. ప్రభుత్వ కాంప్లెక్సు భవనాలు ప్రత్యేకంగా ఉండాలని ప్రముఖ ఆర్కిటెక్టులతో డిజైన్లు చేయించాం. కొందరు గ్రాఫిక్స్ అంటూ ఎగతాళి చేశారు. ఆ గ్రాఫిక్స్ నిజం అవుతుంటే ఎగతాళి చేసిన వాళ్లంతా తలలు దించుకోవాలి. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి వికేంద్రీకరించేలా ప్రణాళికలు చేశాం. అసెంబ్లీలో రాజధాని 40 వేల ఎకరాలు కావాలన్న వ్యక్తి తర్వాత మూడు రాజధానులని మాట తిప్పేశాడు. 2019-24 మధ్య రైతుల ఉద్యమాన్ని చరిత్ర మర్చిపోదు. అమరావతితో పాటు రాష్ట్రం అంతటా అభివృద్ధి కావాలన్నదే నా ఆకాంక్ష. అమరావతిని ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నాం. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### రాజధాని నిర్మాణంలో ఐదు కాన్సెప్టులు

"అమరావతి రాజధానికి రాజమార్గం సీడ్ యాక్సెస్ రోడ్డు అందుబాటులోకి వచ్చేసింది. నగర నిర్మాణంలో ఇది ప్రారంభం మాత్రమే. మూడో దశలో ఇది తాడేపల్లి వద్ద జాతీయ రహదారికి కనెక్టు అవుతుంది. అమరావతి రాజధాని పూర్తి కాలుష్య రహిత నగరంగా మారుతుంది. డీప్‌టెక్ క్యాపిటల్ గా దీనిని తయారు చేస్తున్నాం. ఐదు ముఖ్యమైన అంశాలతో రాజధాని నిర్మాణం చేపడుతున్నాం. నో పోల్స్, బ్లూ, గ్రీన్, గ్రీన్ ఎనర్జీ, క్వాంటం డీప్ టెక్ లాంటి ఐదు కాన్సెప్టులతో నిర్మాణం జరుగుతోంది. ఏఐ, క్వాంటం కంప్యూటర్ వ్యాలీగా అమరావతి మారుతుంది. టాప్ 5 నగరాల్లో ఒకటిగా తయారవుతుంది
అమరావతి, మంగళగిరి-తాడేపల్లి, గుంటూరు, విజయవాడ కార్పొరేషన్లు రాజధాని పరిధిలోనే ఉంటాయి. 190 కిలోమీటర్ల అవుటర్, 96 కిలోమీటర్ల ఇన్నర్ రింగురోడ్డు మంజూరు చేసిన కేంద్రానికి ధన్యవాదాలు. 2028 నాటికి భారత్ మెచ్చిన రాజధానిగా అమరావతిని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తాం. సింధూ నాగరికత తరహాలోనే రాజధాని నగరంలో సీడ్ యాక్సెస్ రహదారులు నిర్మాణం జరుగుతున్నాయి. ఇక అమరావతి అన్ స్టాపబుల్. రాజధాని లో నిర్మిస్తున్న రోడ్డును అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నించారు. ఈ తరహా వ్యక్తులతో రాష్ట్రానికి చాలా ప్రమాదం. రాష్ట్రాభివృద్ధి కోసం నిర్దుష్టమైన లక్ష్యాలను పెట్టుకుంటున్నాం". అని సీఎం అన్నారు.

### జెండా- సాధించాల్సిన అజెండాతో సంకల్పం

"2047 నాటికి ఏపీని స్వర్ణాంధ్ర చేయాలన్న సంకల్పం తీసుకున్నాం. ప్రజలు వ్యక్తులుగా మీరేం సంకల్పం తీసుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చేతిలో జాతీయ జెండా, మనస్సులో అజెండాతో సాధించాల్సిన లక్ష్యాన్ని సంకల్పం చేయండి. అనునిత్యం మీ సంకల్పాన్ని నెరవేర్చుకునే ఆలోచనలు చేస్తే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్యం అవుతుంది. మనకు స్వాతంత్ర్యం ఎందుకు వచ్చిందన్న అంశాన్ని అంతా మర్చిపోతున్నాం. జెండా వందనంతో పాటు దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేలా ఆలోచనలు చేయటం ముఖ్యం. రైతులు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు ఎవరైనా తమ తమ స్థాయిల్లో కృషి చేయాలి. ప్రతీ ఇల్లు, వాణిజ్య సంస్థ పైనా జాతీయ జెండా ఎగరాలి. మండల, అసెంబ్లీ నియోజకవర్గాలు, జిల్లాల్లో తిరంగా ర్యాలీలు నిర్వహించాలి. ఓ ప్రజా ఉద్యమంగా తిరంగా ర్యాలీ జరగాలి. వచ్చే 21 ఏళ్లలో వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర కల సాకారం కావాలి. ఆ శక్తి సామర్థ్యాలను ప్రజలే అందించాలి. అమరావతి రాజధాని అభివృద్ధికి ప్రజలూ ఆలోచనలు పంచుకోవాలి. అమరావతి ఆర్థిక రాజధానిగా ఎదగాలి. "అని సీఎం అన్నారు. అనంతరం మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రవణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ భాష్యం రామకృష్ణలతో కలిసి రాయపూడి వద్ద నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవన సముదాయాన్ని సీఎం పరిశీలించారు.

## ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై సిట్ నివేదిక కు జగన్ సమాధానం చెప్పాలి



**- యువతను, కోర్టులను తప్పుదారి పట్టించిన జగన్ రాజకీయాల్లో ఉండే అర్హత లేదు.**
**-సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, డా..శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి**

**అమరావతి, ఆగస్టు 13:(విజన్ ఆంధ్ర)**


ఏపీపీఎస్సీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను, పాపాలను సిట్ నివేదిక ద్వారా స్పష్టంగా బయటపడిందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సిట్ నివేదిక ప్రకారం 158 మంది వాల్యుయేటర్లలో కేవలం 72 మందికి మాత్రమే అర్హత ఉంది. మిగిలిన అర్హత లేని వ్యక్తులతో వాల్యుయేషన్ జరిగిందన్నారు. అధికారిక వ్యవస్థ ద్వారా కాకుండా ప్రైవేట్ జీమెయిల్ ఖాతాలు, వ్యక్తిగత ఐడీలు, డ్రైవ్‌ల ద్వారా వాల్యుయేషన్ నిర్వహించారు. ఆన్సర్ షీట్లు ప్రైవేట్ రిసార్ట్‌కు తరలించి 86 రోజులు అక్కడ ఉంచారు. సీసీ కెమెరాలు లేకుండా, యూనివర్సిటీ నిపుణులు లేకుండా వాల్యుయేషన్ జరిగింది. ఎంపికైన 165 మంది అభ్యర్థుల్లో 160 మంది (96.97 శాతం) ఓఎంఆర్ షీట్లలో దిద్దుబాట్లు జరిగాయి. మొత్తం 736 మంది అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లలో 97.55 శాతం మందికి దిద్దుబాట్లు కనిపించాయని సిట్ నివేదిక ద్వారా స్పష్టమైంది. వైట్నర్/వైట్ కరెక్షన్ వాడకం, సంతకాలు సరిపోకపోవడం, ఒకే పేపర్‌లో రెండు రకాల ఇంక్ వాడకం, చీఫ్ ఎగ్జామినర్ సంతకాలు సరిపోకపోవడం వంటి అనేక అక్రమాలు ఫోరెన్సిక్ పరీక్షల్లో తేలాయి. మొదటి వాల్యుయేషన్ మార్కులు, డిజిటల్ ఫలితాల మధ్య వ్యత్యాసాలు సిట్ గుర్తించింది. ఇవి కేవలం సాంకేతిక తప్పిదాలు కావు. యువత భవిష్యత్తుతో ఆడిన చెలగాటం. మెరిట్ ఉన్న అభ్యర్థులకు అన్యాయం జరిగింది. గత ప్రభుత్వం హయాంలో జరిగిన ఈ అక్రమాలకు మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రధాన బాధ్యుడు. మా ప్రభుత్వం డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు అత్యంత పారదర్శకంగా, మెరిట్ ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించబడ్డాయి. ఎన్నికల మేనిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలు హామీలో భాగంగానే డీఎస్సీని నిర్వహించాం. వైసీపీ నాయకులు 240కి పైగా కేసులు వేసినా, కేంద్ర మార్గదర్శకాలు ఉన్నా అన్నింటినీ చట్టబద్ధంగా అధిగమించి, ఎలాంటి అడ్డంకులు లేకుండా డీఎస్సీని పూర్తి చేశాం. డీఎస్సీలో పారదర్శకంగా జరిగిన ప్రక్రియపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ధర్నాలు చేస్తున్న వారు, సిట్ నివేదికలో తేలిన తమ అక్రమాలపై సమాధానం చెప్పాలి. యువతను తప్పుదారి పట్టించిన వారికి రాజకీయాల్లో ఉండే నైతిక అర్హత లేదు. తెలుగుదేశం ప్రభుత్వం యువతకు న్యాయం చేస్తూ, మెరిట్ ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పిస్తూ ముందుకు సాగుతోంది. గతంలో జరిగిన అక్రమాలపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయి.

## పంజాబ్, హర్యానాలో కేంద్ర మంత్రుల పర్యటన

### - ఆగస్టు 14న శివరాజ్ సింగ్ చౌహాన్, ప్రహ్లాద్ జోషి పర్యటన

**చండీగఢ్, ఆగస్టు 13:(విజన్ ఆంధ్ర)**

ప్రజా పంపిణీ వ్యవస్థలో సాంకేతిక పారదర్శకతను పెంచడం, ఆహార ధాన్యాల నిల్వసరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, ప్రహ్లాద్ జోషి ఆగస్టు 14న పంజాబ్, హర్యానాలో పర్యటించనున్నారు. చండీగఢ్‌లోని టాగోర్ థియేటర్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (జదీణజ) ఆధారిత డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ణదీ) వ్యవస్థను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభించనున్నారు. పంజాబ్ గవర్నర్ గులాబ్‌చంద్ కటారియా అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రత్యేక అతిథిగా పాల్గొంటారు. కేంద్ర సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బంభానియా కూడా హాజరవుతారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ కింద ఆహార ధాన్యాలు, ఇతర ప్రయోజనాల చెల్లింపులను లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, సురక్షితంగా, సకాలంలో అందించేందుకు



చర్యలు చేపట్టనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు అజీజ్‌పూర్ గ్రామంలో కేంద్ర మంత్రులు రైతులతో నేరుగా సమావేశమై వారి సమస్యలు, సూచనలను తెలుసుకోనున్నారు. రైతుల నుంచి క్షేత్రస్థాయి అభిప్రాయాలను సేకరించి విధానాలను మరింత రైతు కేంద్రంగా రూపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సాయంత్రం 4.30 గంటలకు హర్యానాలోని కైతల్ జిల్లా ధండ్‌లో ఉన్న ఎఫ్‌సీఐ సైలోను శివరాజ్ సింగ్ చౌహాన్ సందర్శించనున్నారు. ఆహార ధాన్యాల నిల్వ సామర్థ్యం, నాణ్యతా నిర్వహణ, ఆధునిక సైలో వ్యవస్థలు, సరఫరా గొలుసు పరిస్థితిని ఆయన సమీక్షించనున్నారు. పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన అమలుతో పాటు, ధాన్యం నిల్వపంపిణీలో ఆధునిక సాంకేతికత వినియోగానికి ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## హిందూముస్లింలు రెండు కళ్లలాంటి వారు: సీఎం రేవంత్‌రెడ్డి

**మైనారిటీ ప్రతిభా సదస్సులో 782 మంది అభ్యర్థులకు అభినందనలు**

**హైదరాబాద్, ఆగస్టు 13:(విజన్ ఆంధ్ర)**

హిందూ, ముస్లింల మధ్య తనకు ఎలాంటి వ్యత్యాసం లేదని, ఇరువర్గాలు తనకు రెండు కళ్లలాంటివని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ కోసం ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమితులైన అభ్యర్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
బంజారాహిల్స్‌లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ మైనారిటీల ప్రతిభా సదస్సులో సీఎం పాల్గొన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 తదితర ఉద్యోగ నియామకాల్లో ఎంపికైనవారితో పాటు నీట్, ఐఐటీ, ఎన్ఐటీ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ప్రతిభ చూపిన 782 మంది మైనారిటీ అభ్యర్థులను సీఎం అభినందించారు.

### చదువుతో పాటు నైపుణ్యాలపై దృష్టి

"చదువొక్కటే మన భవిష్యత్తును మార్చుతుంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను పూర్తి చేసి, ఆ తర్వాత నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. నైపుణ్యాలు ఉన్నవారికి దేశంలోనే కాకుండా జర్మనీ, జపాన్ వంటి దేశాల్లోనూ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. యువతను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ATC లు) మార్చామని, పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకొచ్చామని సీఎం తెలిపారు. కష్టపడి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

### మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యం

మైనారిటీలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్లను తొలగించేందుకు ప్రయత్నాలు జరిగినా సాధ్యం కాలేదని సీఎం పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

# సంపాదకీయం

## డ్రగ్స్ ముప్పు నుంచి బయిటపడేదెలా..

తెలుగు రాష్ట్రాల్లో డ్రగ్స్ సమస్య ఇంతింతై వటుడింతై అన్నట్టుగా విస్తరిస్తోంది. మొదట్లో హైదరాబాద్ కు మాత్రమే పరిమితం అనుకున్న డ్రగ్స్ ఇప్పుడు.. ఎడాపెడా ఎక్కడపడితే అక్కడ పట్టుబడుతున్నాయి. చివరకు డ్రగ్స్ పెడ్లర్లలో డాక్టర్లు, టీచర్లు, విద్యార్థులు కూడా ఉండటం అందర్నీ అవాక్కయ్యేలా చేస్తోంది. అంతకుముందు పబ్బులు, క్లబ్బుల్లో మాత్రమే డ్రగ్స్ దందా జరుగుతోందనే భ్రమలో ఉన్న అధికారులకు.. ఇటీవలి కేసులు కళ్లు తెరిపిస్తున్నాయి. ఉదాహరణకు వీకెండ్‌లో డాక్టర్లంతా ఓ చోట కలుస్తుంటారు. అది పైకి సాధారణ గెట్‌టుగెదర్‌లాగే ఉంటుంది. కానీ పొరపాటున పోలీసులొస్తే.. వారంతా కంగారు పడతారు. పరారవటానికి ప్రయత్నిస్తారు. అలాంటి సందర్భాల్లో డాక్టర్ల దగ్గర డ్రగ్స్ దొరకటం చూసి పోలీసులు విస్తుపోతున్నారు. అదే సమయంలో స్కూలు బ్యాగ్‌లు, కాలేజీ క్యాంటీన్లలో డ్రగ్స్ పట్టుబడే కల్చర్ కూడా బాగా పెరిగిపోయింది. ఇప్పటికే చాలాసార్లు విద్యాసంస్థల యాజమాన్యాలకు పోలీసులు వార్నింగ్ ఇచ్చినా.. ప్రతి విద్యార్థిని 24 గంటలు తాము మాత్రం ఎలా గమనించగలమని అవి చేతులెత్తేశాయి. చివరకు క్యాంపస్‌లో డ్రగ్స్ దొరక్కుండా జాగ్రత్తపడుతున్నాయి. కానీ డ్రగ్స్ మత్తుకు అలవాటుపడ్డ విద్యార్థులు ఏదో మార్గంలో డ్రగ్స్ తీసుకుంటూనే ఉన్నారు. విద్యార్థుల సౌకర్యం కోసం.. డ్రగ్స్ చాక్లెట్లు, డ్రగ్స్ సిగరెట్లు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. అధికారులు డ్రగ్స్‌కు ఓ తలుపు మూసేస్తే.. మరో నాలుగు తలుపులు తెరుచుకుంటున్నాయి. అందుకే టాస్క్ ఫోర్స్, ఈగల్ పేరుతో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసినా.. అనుకున్న స్థాయిలో డ్రగ్స్‌ను కట్టడి చేయడం సాధ్యం కావడం లేదు.విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన టీచర్లు..చేయాల్సిన పని వదిలిపెట్టి స్టూడెంట్స్ కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. కేరళలోని వడకరలో రెండ్రోజుల క్రితం వెలుగులోకి వచ్చిన రవాణా కేసులో ముగ్గురు టీచర్లతో సహా ఓ డెలివరీ బాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.దర్యాప్తులో భాగంగా నిందితుల వాట్సాప్ మేసేజ్ లు, బ్యాంకు అకౌంట్ల ట్రాన్సాక్షన్లు పరిశీలించిన పోలీసులు..డ్రగ్స్ సరఫరా వెనుక కింగ్ పిన్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన టీచర్లు ఇలాంటి అక్రమాలకు పాల్పడటం, డబ్బు కోసం అడ్డదారులు తొక్కడం వారి వ్యక్తిగత జీవితాలనే కాదు.. యువత భవిష్యత్తును కూడా నాశనం చేస్తుంది డ్రగ్స్ కొనుగోలుకు కావాల్సిన డబ్బుకోసం వాటి విక్రయానికి సిద్ధపడుతున్నారు. దొంగతనాలు, దోపిడీలకూ తెగబడుతున్నారు. గంజాయి మత్తు తలకెక్కి రాత్రిళ్లు వీధుల్లో గొడవలకు దిగుతూ భయోత్పాతం సృష్టిస్తున్నారు. జీవితాలు అల్లకల్లోలమై ఆఖరికి ఆత్మహత్యలకూ పాల్పడుతున్నారు. కాసుల యావతో జాతి భవితవ్యాన్ని చీకట్లోకి నెడుతున్న డ్రగ్స్ కింగ్ పిన్లకు త్వరగా శిక్షలు పడకపోతుండటం వల్లే డ్రగ్స్ వెల్లువకు అడ్డుకట్టవేయడం సాధ్యపడట్లేదు.ఎన్‌డీపీఎస్ చట్టం కింద 2022-24 మధ్య దేశవ్యాప్తంగా మూడు లక్షల కేసులు నమోదయ్యాయి. 3.75 లక్షల మంది అరెస్టయ్యారు. కానీ, 268 మందికే శిక్షలు పడ్డాయి. తనిఖీలు, నమూనాల జప్తు, తరలింపుల్లో లోపాలు, ఫోరెన్సిక్ పరీక్షల్లో ఆలస్యం వంటివి దుర్మార్గులకు వరమవుతున్నాయి. చాలా రాష్ట్రాల్లో ప్రత్యేక ఎన్‌డీపీఎస్ కోర్టులు లేకపోవడం వల్లా కేసుల మేటలు పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం సంబంధిత కేసులు నాలుగు లక్షల వరకు న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ వీలైనంత త్వరగా కొలిక్కి రావాలంటే- అవసరానికి తగినట్లు అన్నిచోట్లా స్పెషల్ కోర్టులను ఏర్పాటుచేయాలి. డ్రగ్స్ కేసుల దర్యాప్తులో సిబ్బందికి తగిన శిక్షణ అందించాలి. మాదకమూకల పీచమణచడంలో అన్ని రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలి. అన్నింటికన్నా ముఖ్యంగా తల్లిదండ్రులు తమ బిడ్డలు ఏం చేస్తున్నారో కనిపెట్టుకుని ఉంటూ, వారి ప్రవర్తనలో మార్పులను ఎప్పటికప్పుడు గమనించాలి. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి డ్రగ్స్ వల్ల తలెత్తే దుష్పరిణామాలపై విద్యార్థులకు అనునిత్యం అవగాహన కల్పిస్తూ, వారిని సరైన దారిలో

## తెదేపా కార్యకర్త కుటుంబానికి 5 లక్షలు పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన పరిటాల శ్రీరామ్



**ధర్మవరం, ఆగస్టు 13((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**

ప్రమాదంలో మరణించిన 30 రోజుల్లోనే నామినికి 5 లక్షలు అందజేసిన తెలుగుదేశం పార్టీ ధర్మవరం పట్టణం రామ్ నగర్ లో గల తెదేపా కార్యకర్త జింకా చంద్రశేఖర్ గత జూన్ నెలలో మదనపల్లి వద్ద కారు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురై మరణించాడు. విషయం తెలుసుకున్న తెదేపా ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ జింకా చంద్రశేఖర్ పార్టీ సభ్యత్వం ఉన్న దృష్ట్యా తక్షణమే మంగళగిరిలోగల తెదేపా ఇన్సూరెన్స్ విభాగానికి సమాచారం అందించి రిజిస్టర్ చేయించారు.తెదేపా ఇన్సూరెన్స్ విభాగం వారు పంపిన 5 లక్షల చెక్కును జింకా చంద్రశేఖర్ భార్య జింకా దేవి రెడ్డమ్మకు 5 లక్షల చెక్కును పరిటాల శ్రీరామ్ అందజేశారు.

## స్వర్ణ గ్రామ సచివాలయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం



**నల్లమాడ, ఆగస్టు 13( (విజన్ ఆంధ్ర) విలేకరి)**

నల్లమాడ మండలంలోని స్వర్ణ గ్రామంలో నిర్మించిన గ్రామ సచివాలయం3 కార్యాలయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. కొంతకాలంగా అసంపూర్తిగా ఉన్న కార్యాలయ భవనం పనులపై ఇటీవల " (విజన్ ఆంధ్ర) "లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.ఈ కథనంపై అధికారులు స్పందించి, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయించారు. ప్రస్తుతం కార్యాలయ భవనం పూర్తి స్థాయిలో సిద్ధం కావడంతో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగంగా అందించేందుకు ఈ సచివాలయం3 కార్యాలయం ఉపయోగపడనుంది. త్వరలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు సమాచారం. కార్యాలయం అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు వివిధ ప్రభుత్వ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది. అసంపూర్తి పనులపై స్పందించి పూర్తి చేయడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## NMMS ఫలితాల్లో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల సత్తా - జగరాజుపల్లె ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**పుట్టపర్తి రూరల్,ఆగస్టు 13( (విజన్ ఆంధ్ర) విలేకరి)**

జాతీయ స్థాయిలో నిర్వహించిన NMMS-2025 పరీక్ష ఫలితాల్లో పుట్టపర్తి మండలం జగరాజుపల్లె సమీపంలోని ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు.పాఠశాలకు చెందిన కె . దీపిక 93 మార్కులు, ఎం . వికాస్ నాయక్ 92 మార్కులు సాధించి స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాణా ప్రతాప్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రాబోయే నాలుగేళ్లపాటు ప్రతి సంవత్సరం రూ.12,000 చొప్పున స్కాలర్‌షిప్ అందనుంది.జాతీయ స్థాయి పరీక్షలో



విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్ రాణా ప్రతాప్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## త్రివర్ణ పతాకాలతో పౌర విమానయాన శాఖ ర్యాలీ



-హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ర్యాలీని ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:(విజన్ ఆంధ్ర)**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని 'హర్ ఘర్ తిరంగా అభియాన్2026'లో భాగంగా పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురువారం త్రివర్ణ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్, మంత్రిత్వ శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హాతో పాటు అధికారులు, ఉద్యోగులు ర్యాలీలో పాల్గొన్నారు. అంతకుముందు రామ్మోహన్ నాయుడు, మురళీధర్ మోహోల్ డిజిటల్ వీడియో వాల్‌ను ప్రారంభించారు. అనంతరం 'వందేమాతరం' గీతాన్ని ఆలపించారు.ఉడాన్ భవన్ నుంచి రాజీవ్ గాంధీ భవన్‌లోని ఏవియేషన్ పార్క్ వరకు త్రివర్ణ ర్యాలీ కొనసాగింది. మంత్రిత్వ శాఖ, అనుబంధ, అధీన కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్వయంప్రతిపత్తి సంస్థల అధికారులు, సిబ్బంది జాతీయ జెండాలను చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు.దేశభక్తి, జాతీయ ఐక్యత, గర్వాన్ని చాటుతూ ర్యాలీ సాగింది. ఏవియేషన్ పార్క్ వద్ద జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.'హర్ ఘర్ తిరంగా అభియాన్2026'లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా జాతీయ జెండాను గర్వంగా ప్రదర్శిస్తూ స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.ఈ కార్యక్రమంలో ఏఏఐ ఛైర్మన్ విపిన్ కుమార్, డీజీసీఏ డైరెక్టర్ జనరల్ వీర్ విక్రమ్ యాదవ్, ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్, బీసీఏఎస్ డైరెక్టర్ జనరల్ రాజేష్ నిర్వాన్, ఏఈఆర్ఏ ఛైర్మన్ ఎస్కేజీ రహతే తదితరులు పాల్గొన్నారు.

## 'ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్' ప్రత్యేక సంచిక విడుదల

**- 'సశక్త్ భారత్' ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:(విజన్ ఆంధ్ర)**

రక్షణ మంత్రిత్వ శాఖ అంతర్గత పత్రిక 'సశక్త్ భారత్' తాజా ప్రత్యేక సంచిక 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్'ను రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ గురువారం న్యూఢిల్లీలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సంజయ్ సేథ్ మాట్లాడుతూ.. భారతదేశ సాంస్కృతిక, భాషా, భౌగోళిక వైవిధ్యం ప్రపంచంలోనే ప్రత్యేకమైనదని అన్నారు. విభిన్న సంప్రదాయాలు, జీవన విధానాలు, విశ్వాసాలు ఉన్నప్పటికీ భారతదేశం ఐక్యత, సామరస్య స్ఫూర్తితో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గుర్తింపు, బలం అని



అన్నారు.'సశక్త్ భారత్' తాజా సంచికను 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తికి అంకితం చేశారు. దేశంలోని ఉత్తరం నుంచి దక్షిణం వరకు, తూర్పు నుంచి పడమర వరకు ఉన్న భౌగోళిక, సామాజిక, సాంస్కృతిక, సహజ వైవిధ్యాన్ని ఈ ప్రత్యేక సంచికలో సృజనాత్మకంగా ఆవిష్కరించారు.

రక్షణ మంత్రిత్వ శాఖ అధికార భాషా విభాగం ప్రచురించే 'సశక్త్ భారత్' పత్రిక అధికారులు, ఉద్యోగుల సృజనాత్మక ప్రతిభకు వేదికగా నిలుస్తోంది. ఇందులో వ్యాసాలు, కవితలు, కథలు, యాత్రా కథనాలతో పాటు వివిధ అంశాలపై తమ అనుభవాలు, ఆలోచనలను అధికారులు, ఉద్యోగులు పంచుకుంటున్నారు.

ప్రత్యేక సంచిక విడుదల కార్యక్రమంలో రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మెట్టక్కివలసలో కూటమి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కూన రవికుమార్





**ఆముదాలవలస, ఆగస్టు 13((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఆమదాలవలస పట్టణంలోని మెట్టక్కివలసలో ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించారు.మెట్టక్కివలస ప్రాంతంలో ప్రజల సమస్యలను ఇంటి వద్దే అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం తదితర అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, రానున్న రోజుల్లో ఆమదాలవలస నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని కూన రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు , స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా.. దేశభక్తి స్ఫూర్తిని చాటిన అమిత్ షా

**తిరంగా ఎగురవేసిన కేంద్ర హోం మంత్రి.. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:(విజన్ ఆంధ్ర)** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా గురువారం న్యూఢిల్లీలోని తన నివాసంలో 'హర్ ఘర్ తిరంగా' అభియాన్‌లో భాగంగా జాతీయ జెండాను ఎగురవేశారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం దేశభక్తి, జాతీయ గౌరవ భావనలను మరింత బలోపేతం చేస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. కోట్లాది మంది దేశవాసులు త్రివర్ణ పతాకంతో అనుసంధానమై 'ఏక్ భారత్‌శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని బలోపేతం చేస్తున్నారని అన్నారు.దేశంలోని ప్రతి నగరం, పట్టణం, గ్రామం నుంచి ప్రజలు 'హర్ ఘర్ తిరంగా' అభియాన్‌లో భాగస్వాములు కావాలని కేంద్ర మంత్రి కోరారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు.

అలాగే హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి, అధికారిక వెబ్‌సైట్‌లో సెల్ఫీ అప్‌లోడ్ చేయడం ద్వారా స్వాతంత్ర్య వేడుకల్లో భాగస్వాములు



కావాలని ప్రజలను కోరారు.

## ప్రాణాలు పోతుంటే వదిలేయడం వైసీపీ నైజం.. ప్రాణాలు కాపాడటం టీడీపీ సంస్కారం

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**ఎన్టీఆర్ భవన్, మంగళగిరి (విజన్ ఆంధ్ర)**

సోషల్ మీడియా, కొన్ని టీవీ ఛానెళ్లు, పత్రికలను వేదికగా చేసుకుని వైఎస్సార్‌సీపీ నాయకులు వాస్తవాలను అవాస్తవాలుగా, అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ తనపై దుష్ప్రచారం చేస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మండిపడ్డారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు మీడియా ముందుకు వచ్చానని ఆయన తెలిపారు. ఇటీవల పలాసలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు బైక్‌తో ప్రమాదానికి కారణమై, దానయ్య అనే వ్యక్తిని రోడ్డుపైనే వదిలేసిన ఘటనను పక్కదారి పట్టించేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. కేసును తప్పుదోవ పట్టించేందుకు మరొకరిని బాధ్యుడిగా చూపించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలపై ప్రజల దృష్టి మళ్లించేందుకే, సుమారు 20 నెలల క్రితం జరిగిన తమ కారు ప్రమాద ఘటనను ఇప్పుడు తెరపైకి తెచ్చి తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 21న (2024) మా అబ్బాయి వివాహ ఆహ్వాన పత్రికలు పంపిణీ చేయడానికి మా డ్రైవర్, సిబ్బంది కారులో వెళ్తున్నారు. పెద్దసీది నుంచి పాతపట్నం వెళ్తుండగా కొరసవాడ గ్రామం దగ్గర మధ్యాహ్నం 12:00 నుండి 1:00 గంటల మధ్యలో ఈ అనుకోని ప్రమాదం జరిగింది. మా కారు సరైన రోడ్డు మార్గంలో (లెఫ్ట్ సైడ్) వెళ్తుండగా, మన్యం జిల్లా నుంచి పాతపట్నంలో అంత్యక్రియలకు వచ్చి తిరుగు ప్రయాణమైన ఆటో రాంగ్ రూట్‌లో (రైట్ సైడ్) వచ్చి మా కారును బలంగా ఢీకొట్టింది. ఈ విషయాన్ని అక్కడ ఉన్న స్థానిక ప్రజలందరూ ప్రత్యక్షంగా చూశారు. ప్రమాదం జరిగిన వెంటనే మా డ్రైవర్, అక్కడికి కేవలం 3 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న మా ఆఫీస్ సిబ్బంది, పిఏలు తక్షణమే అక్కడకు చేరుకున్నారు. వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి, గాయపడిన ఐదుగురినీ శ్రీకాకుళం రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరగడం దురదృష్టకరమే, కానీ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మా నైజం. సీదిరి అప్పలరాజు గారిలా బాధితులను రోడ్డుపై వదిలేసి వెళ్లే మనస్తత్వం మాది కాదు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే నేను స్వయంగా శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి వెళ్లాను. అక్కడ ఉన్న సూపరింటెండెంట్, డాక్టర్లతో మాట్లాడి, గాయపడిన ఐదుగురి వద్దకూ వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పాను. బాధితుల్లో 'భోగయ్య' అనే వ్యక్తి పరిస్థితి కొద్దిగా సీరియస్‌గా ఉందని డాక్టర్లు చెప్పగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఆయనను కార్పొరేట్ హాస్పిటల్ (మెడికవర్) కి మార్పించి నా సొంత ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాను. ఈ ఘటన అంతా పగటిపూట, ఊరి నడిబొడ్డున ప్రజలందరి సమక్షంలో జరిగింది. పోలీసుల ఇన్వెస్టిగేషన్ రికార్డులు, రిమ్స్ ఆసుపత్రి రికార్డులు పరిశీలిస్తే ఎవరిది తప్పు, ఎవరు బాధ్యతగా వ్యవహరించారనేది స్పష్టంగా తెలుస్తుంది. అటువంటిది, తమ పార్టీ నాయకులు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి నాపై తప్పుడు అభియోగాలు మోపడం గొడ్డలి పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. నిజానిజాలు గ్రహించి ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు, మీడియా మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుటుంబ సభ్యులు నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాను. పలాసలో అప్పలరాజు గారి కుమారుడు కనీస మానవత్వం లేకుండా 'హిట్ అండ్ రన్' చేసి ఒక నిరుపేద పశువుల కాపరి (దానయ్య) ప్రాణాలు తీస్తే... ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి, నాపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒలింపిక్స్‌లో గనుక 'హిట్ అండ్ రన్' పోటీలు ఉంటే ప్రపంచంలోనే మొదటి స్థానం గొడ్డలి పార్టీ నాయకులకే వస్తుంది. ప్రమాదం జరిగిన రోజే (21 డిసెంబర్ 2024) నేను స్వయంగా రిమ్స్ హాస్పిటల్‌కు వెళ్లాను. బాధితుడు 'భోగయ్య' గారికి అప్పటికే గుండె సమస్య (హార్ట్ ప్రాబ్లమ్) ఉండి, పల్స్ పడిపోతోందని మెయిన్ డాక్టర్ చెప్పగానే... క్షణం ఆలస్యం చేయకుండా అదే రోజు రాత్రి ఆయన్ను 'మెడికవర్' కార్పొరేట్ హాస్పిటల్‌కి మార్పించాను. మెడికవర్ ఆసుపత్రిలో ఆయనకు ప్రత్యేక వైద్యం అందిస్తూ లక్షలాది రూపాయల బిల్లులను నా సొంత ఖర్చులతో భరించాను. దీనికి సంబంధించిన ప్రతి బిల్లు, డాక్యుమెంట్లు నా దగ్గర ఆధారాలుగా ఉన్నాయి. దురదృష్టవశాత్తూ భోగయ్య గారు 4 రోజుల చికిత్స అనంతరం ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయన కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బులు రావడానికి సమయం పడుతుందని, కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పెద్దలు కోరడంతో... నేను వెంటనే స్పందించి ₹5,00,000 (ఐదు లక్షల రూపాయలు) ఆర్థిక సహాయం అందిస్తానని మాటిచ్చాను. ఇందులో భాగంగానే ₹1,85,000 (లక్షా ఎనభై ఐదు వేల రూపాయలు) ఫోన్ పే (గ్రాష్ట్రశీఅవూవ) ద్వారా భోగయ్య గారి అబ్బాయి ఖాతాకు జమ చేశాను. మిగతా నలుగురు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి సురక్షితంగా డిస్చార్జ్ చేయించాం. పాతపట్నం ఎమ్మెల్యే కారు యాక్సిడెంట్‌కు ఒక న్యాయం... నా కొడుకు యాక్సిడెంట్‌కు ఒక న్యాయమా?" అని సీదిరి అప్పలరాజు గారి భార్య ప్రశ్నించారు. అమ్మా! మీకు, మాకు ఉన్న తేడా ఇదే. ప్రమాదం జరిగిన మరుక్షణమే 108కి ఫోన్ చేసి, హాస్పిటల్‌లో చేర్పించి, లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చేయించి, ఆ కుటుంబానికి రూ. 5 లక్షల సాయం అందించి ఆదుకున్నాం. మీ భర్త డాక్టర్ అయి ఉండి కూడా, రోడ్డుపై రక్తం ఓడుతూ పడి ఉన్న దానయ్య అనే నిరుపేదని కనీసం హాస్పిటల్‌కి తీసుకెళ్లే మానవత్వం మీ అబ్బాయికి గానీ, మీకు గానీ లేకపోయింది. పైగా కేసు నుంచి తప్పించుకోవడానికి సాక్ష్యాలను తారుమారు చేస్తూ డ్రైవర్‌ను మార్చారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పనిచేస్తున్నాం. మేం తప్పు చేస్తే మా నాయకుడు సహించరు, శిక్షిస్తారు. ఒక సాధారణ, బడుగు బలహీన వర్గాల కుటుంబం నుంచి వచ్చినవాడిగా నాకు పేదల కష్టాలు తెలుసు. రోడ్డు మీద శవాలను విడిచిపెట్టి పారిపోయే నైజం వైసీపీది... ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే సంస్కారం తెలుగుదేశం పార్టీది. మీడియా మిత్రులు, ప్రజలు ఈ రెండింటికీ ఉన్న వ్యత్యాసాన్ని గమనించాలని కోరుతున్నాను.

ఒక వ్యవసాయ కూలీ కుటుంబం నుంచి వచ్చి, బడుగు బలహీన వర్గాల అండతో, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో ప్రజాసేవ చేసే అవకాశం పొందిన సామాన్యుడిని నేను. నిత్యం ప్రజల్లో ఉంటూ సేవ చేయడమే నా ధ్యేయం. అటువంటిది నాపై, నా పార్టీపై ఆధారాల్లేకుండా తప్పుడు అభియోగాలు మోపుతుంటే ఎంతో మనస్తాపానికి గురై ఈ ఆధారాలను మీడియా ముందుకు తెస్తున్నాను. మాకు రూపాయి కూడా అందలేదు, మమ్మల్ని పట్టించుకోలేదు" అని కొందరు చేస్తున్న దుష్ప్రచారంలో నిజం లేదు. మరణించిన భోగయ్య గారి కుమారుడు మధు ఖాతాకు నా స్వంత డబ్బుల నుంచి రూ. 1,85,000 ఫోన్ పే (గ్రాష్ట్రశీఅవూవ) ద్వారా పంపిన డిజిటల్ ట్రాన్సాక్షన్ రికార్డులు ఇవిగో. మిగిలిన మొత్తాన్ని క్యాష్ రూపంలో అందజేశాం. ప్రమాదం మధ్యాహ్నం 1:00 గంటకు జరిగితే, సరిగ్గా 3:00 గంటలకల్లా బాధితుడు భోగయ్య కుమారుడు మధు స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. మా కారును తోలుతున్న డ్రైవర్ రాజేష్ పేరు మీదనే ఎఫ్ఐఆర్ నమోదు చేయించారు. ప్రమాదం జరిగిన వెంటనే మా డ్రైవర్ అక్కడ ఉన్నాడు, కారు మాదే అని ఒప్పుకున్నాం, గంటల వ్యవధిలోనే బాధ్యతాయుతంగా పోలీసులకు సహకరించాం. మేము వైఎస్సార్‌సీపీ నాయకుల్లాగా ప్రమాదం చేసి నాలుగు రోజులు దాక్కుని, కారు మార్చి, డ్రైవర్‌ను మార్చి సాక్ష్యాలను తారుమారు చేయలేదు. గుంటూరులో 'సింగయ్య' అనే వ్యక్తిపై కారు ఎక్కించి శవాన్ని పక్కన పడేసి వెళ్లిన చరిత్ర మీ నాయకుడు జగన్‌ది... పలాసలో పశువుల కాపరి 'దానయ్య'ను ఢీకొట్టి రక్తం ఓడుతున్నా పట్టించుకోకుండా పారిపోయిన సంస్కృతి మీ అప్పలరాజు గారిది. అసలు మీరా నన్ను ప్రశ్నించేది? భోగయ్య గారి కుటుంబానికి ఇన్సూరెన్స్ క్లైమ్ ద్వారా లక్షలాది రూపాయలు వస్తాయి. అది వచ్చే వరకు ఆ కుటుంబ జీవన ఉపాధి కోసం నేను మాట ఇచ్చిన రూ. 5 లక్షల సాయం అందిస్తున్నాను. అంతేకాకుండా, ఆ కుటుంబంలోని అర్హత కలిగిన వ్యక్తికి నా సొంత హాస్పిటల్‌లో గానీ, ప్రభుత్వ అవుట్‌సోర్సింగ్ / కాంట్రాక్ట్ ప్రాతిపదికన గానీ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పాను. అప్పలరాజు గారి భార్య గారు ఒక తల్లిగా మాట్లాడుతున్నానంటూ... ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శుక్రవారం 14-8-2026

# 200 అడుగుల భారీ జాతీయ పతాకంకు విద్యార్థుల వందనం



**తిరుపతి, ఆగస్టు 13,(విజన్ ఆంధ్ర).**
200 అడుగుల జాతీయ పతాకానికి విద్యార్థులు అంకెల ఆకారంలో వందనం చేయడం జరిగింది. ఈరోజు తిరుపతి లోని ముత్యాల రెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అతిపెద్ద జాతీయ పతాకాన్ని విద్యార్థులు పాఠశాలలో ఆవిష్కరించి ఎగురవేయగా మరి కొంతమంది విద్యార్థులు 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని గుర్తుచేస్తూ 80 ఆకారంలో విద్యార్థులు కూర్చొని పతాకానికి నేలను తాకుతూ నమస్కరించడం ప్రాధాన్యత సంచరించుకుంది 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోషల్ ఉపాధ్యాయుడు సురేష్ నిర్వహించగా విద్యార్థులు జాతీయ పతాకాన్ని గౌరవిస్తూ స్వాతంత్ర సమరయోధులను గురించి స్మరించుకున్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని సూచించారు. అంకెల రూపంలో గల విద్యార్థుల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది ఈ కార్యక్రమానికి డేగల మహేష్ హిమబిందు సహకారం అందించగా ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్మీకుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వ వైఫల్యం

**- ఎన్నికలలో ఇచ్చిన హామిలు నెరవేర్చడానికి రెండున్నర సంవత్సరాలు సరిపోలేదా...??**

**- వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు ఎన్నికలను బహిష్కరించాలని తీర్మానం... గ్రామ గ్రామాన వాల్మీకుల సమావేశాలు**

**మదనపల్లె, ఆగస్టు 13,(విజన్ ఆంధ్ర).**
రామాయణ సృష్టికర్త మహర్షి వాల్మీకి వారసులైన వాల్మీకి బోయలకు 2024 ఎన్నికలలో సమయంలో కూటమి ఇచ్చిన హామిలు నేరవెర్చడానికి అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలైన పట్టలేదా అని వాల్మీకి కులస్తులు ప్రశ్నించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం నిమ్మనపల్లి మండలం, దిగువ మాచిరెడ్డిగారిపల్లి, మదనపల్లె మండలం మేకలవారిపల్లిలో వాల్మీకి బోయ కులస్తులు సమావేశమై వాల్మీకి బోయల పట్ల కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ కీలక తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు వాల్మీకి బోయల ఓట్లు కోసం ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీలు ఇస్తూ, వారి ఓట్లను పొందుతున్నాయి తప్ప అయితే ఎన్నికలు పూర్తయిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాల్మీకి బోయలను మోసం చేస్తూనే వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై రాజకీయ పార్టీల హామీలను నమ్మి మోసపోకూడదని పిలుపునిచ్చారు. వాల్మీకి బోయలకు ఇచ్చిన హామి మేరకు ఎస్టీ జాబితాలో చేర్చే వరకు ఎలాంటి ఎన్నికల్లోనూ ఓటు వేయకుండా ఎన్నికలను బహిష్కరిస్తామని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని వెల్లడించారు. తమ న్యాయమైన డిమాండ్ అయిన ఎస్టీ హోదా సాధించే వరకు పోరాటాన్ని సాగిస్తామని వారు స్పష్టం చేశారు. అనంతరం గ్రామస్థులు మూకుమ్మడిగా ఎన్నికలు బహిష్కరిస్తూ ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కుల పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంస్థ కార్యవర్గ సమావేశం

**రేణిగుంట, ఆగస్టు 13, (విజన్ ఆంధ్ర)**
కరకంబాడి రాస్ ఆఫీస్ నందు రాస్ జనరల్ సెక్రెటరీ వెంకటరత్నం మరియు పొదుపు సంఘాల సంచాలకులు నాగరాజు పర్యవేక్షణలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ప్రార్థన తో మొదలై ఈ కార్యక్రమానికి వచ్చిన మహిళా సభ్యులందరికీ పసుపు, కుంకుమ, గాజులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రస్టీ మెంబర్స్ మస్తానమ్మ, నిత్య సుధ, సుజాత తదితరులు, క్లస్టర్ లీడర్స్ హాజరయ్యి సంఘాల యొక్క పనితీరు, సంఘాలను ఎలా డెవలప్ చేసుకోవాలి, ఎలా జరుగుతున్నాయి అనే విషయాల గురించి చర్చించడం జరిగింది. అంగన్వాడి కార్యాలయాలకు ప్రభుత్వం తరఫున కృషి చేయండి అని రాస్ ప్రధాన కార్యదర్శి కి విన్నవించుకున్నారు. అలాగే రాస్ ఆధ్వర్యంలో హెల్త్ సెంటర్, వెటర్నరీ సేవలు ఎలా ఉన్నాయి ఇంకా ఎలా అభివృద్ధి చేసుకోవాలి అనే విషయాల గురించి చర్చించడం జరిగింది. రాబోవు కాలంలో సంఘాలలో సభ్యులని పెంచుకోవడం గానీ,



సంఘాలు డెవలప్ చేసుకోవడం గానీ, హాస్పిటల్ ఫెసిలిటీస్ డెవలప్ చేసుకోవడం గానీ, వెటర్నరీ క్యాంపులను ఇంకా ఎక్కువగా చేయడం, పిల్లల దత్తత ప్రోగ్రామ్స్, రాస్ చేపట్టే వివిధ సేవ కార్యక్రమాలలో
జె ఎస్ ఎస్ ప్రోగ్రాం టైలరింగ్ శిక్షణ, ఆర్య వర్క్, బ్యూటీషియన్, జ్యూట్ బ్యాగ్స్ ఇలాంటివి ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సభ్యులకు చేయూతగా రాస్ సంస్థ ఎప్పుడు ముందు ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి, అన్బలగన్, రామానుజులు, రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓం శక్తి అమ్మవారి ఆడి పూజలు



**బంగారుపాళ్యం, ఆగస్టు 12, (విజన్ ఆంధ్ర)**
చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం కె.ఎం.కండిగ పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో వెలసిన ఓం శక్తి అమ్మవారి ఆలయంలో మంగళవారం నుండి ఆదివారం వరకు ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆడి పూజలను భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు .ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, కుంకుమార్చనలు, మంగళ హారతులు నిర్వహించారు.మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది.ఈ ఐదు రోజులు ఆలయం వద్ద భజనలు,వీధి నాటకాలు,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ,గ్రామస్తులు తెలిపారు.

# కళాకారుల సమస్యల పై కరపత్రాలు విడుదల

**శ్రీకాళహస్తి/ఏర్పేడు, ఆగస్టు 13, (విజన్ ఆంధ్ర)**
కళాకారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జింక నాగరాజు ప్రజా చైతన్య జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు సి నారాయణదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏర్పేడు మండలం పల్లం గ్రామంలో గ్రామీణ జానపద వృత్తి కళాకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 25వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే కళాకారుల ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కళాకారులకు ఆదరణ కరువైందన్నారు మట్టిలో మాణిక్యాల లాంటి కళాకారులను వెలుగులోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత వహించి అందుకు తగిన నిధులను కేటాయించి ప్రత్యేక అధికారుల్ని నియమించాలని కోరారు. జానపద కళాకారులు, పండరి భజన,చెక్కభజన,
కులుకు భజన, బుర్రకథ,హరికథ ఇతర అనేక రకాల పౌరాణిక నాటక రంగ కళాకారుల పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా



వ్యవహరించి వారి సమస్యలను పరిష్కరించడానికి కళాకారులకు ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, ఈ సమస్యల కొరకు ఆగస్టు 25వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆట పాట మాట కార్యక్రమ ప్రదర్శనను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న గురువులు అందరూ బాధ్యత తీసుకొని ప్రతి గ్రామం నుంచి గురువులు తమ బృందాలను కలెక్టర్ కార్యాలయం వద్దకు తీసుకురావాలని వారి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కరపత్రాలు విడుదల కార్యక్రమం లో చిన్నయ్య దాసు, మునిరాజా, సుబ్రమణ్యం, వంగూరు ముని, రాజా, రత్నయ్య,రవిచంద్ర, శివ, వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, వెంకటరమణ, మురుగయ్య, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# భారత తపాలా శాఖ ద్వారా అంతర్జాతీయ పార్శల్, అంతర్జాతీయ స్పీడ్ పోస్ట్ సేవలు



**తిరుపతి ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**
భారత తపాలా శాఖ ద్వారా అంతర్జాతీయ పార్సెల్ , అంతర్జాతీయ స్పీట్ పోస్టులు రాష్ట్రంలోని అన్ని తపాలా కార్యాలయాల్లో శాఖా, తపాలా కార్యాలయాలు సేవలు చేసేందుకు అందుబాటులో ఉన్నాయని తిరుపతి తపాలా విభాగం సీనియర్ సూపర్డెంట్ పోస్ట్ ఆఫీస్ అధికారి మేజర్ సైదా తన్వీర్ తెలిపారు ఈ సేవల ద్వారా విదేశాల్లో నివసిస్తున్న సోదరులకు, సోదరీమణులకు, స్నేహితులకు , బంధువులకు శుభాకాంక్షలు, కార్డులు, అనుమతించ పడ్డ వస్తువులు, వస్త్రాలు, సురక్షితంగా వేగవంతంగా ఈ సేవల ద్వారా ఉపయోగించుకోవచ్చని అన్నారు ఈ ఏడాది రాఖీ పౌర్ణమి ఈ నెలలో 28 వ తేదీన జరిగే ప్రజలు రాఖీలు, అదేవిధంగా బహుమతులను ముందస్తుగా బుక్ చేసుకోవాలని తపాల శాఖ సూచిస్తుందన్నారు సమయానికి బుకింగ్ చేసుకోవడం ద్వారా విదేశాలకు పంపే రాఖీ పార్సిల్ పండుగకు ముందే చేరుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు ప్రత్యేకంగా రాఖీ కవర్లు, రాఖీ పోస్టల్ కవర్లను పంపించే వినియోగదారులకు పోస్టల్ చార్జీలపై 10 శాతం రాయితీ ఉంటుందన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు విదేశాలకు పంపే ప్యాకింగ్ విధానం, అనుమతించబడిన వస్తువులు చార్జీలు మరియు గమ్య ధ్యాస వివరాలు కోసం మీకు అందుబాటులో ఉన్న పోస్టల్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు భారత తపాల శాఖ విశ్వసనీయమైన అంతర్జాతీయ తపాలా సేవలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కుటుంబాలను అనుసంధానించే సేవలు తపాల శాఖ ముందు ఉంటుందని తెలిపారు

# అమర హాస్పిటల్‌లో ప్రపంచ అవయవ దాన దినోత్సవం





**రేణిగుంట, ఆగస్టు 13, (విజన్ ఆంధ్ర)**
ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని అమర హాస్పిటల్‌లో అవయవ దానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా అమర హాస్పిటల్ ఛైర్మన్ డా. గౌరినేని ప్రసాద్ మాట్లాడుతూ అవయవ దానం మానవతా సేవలలో అత్యున్నతమైనదని పేర్కొన్నారు. మన జీవితానికి ముగింపు వచ్చిన తర్వాత కూడా అవయవ దానం ద్వారా ఇతరులకు కొత్త జీవితాన్ని అందించే అవకాశం ఉందని ఆయన తెలిపారు.
ఒక అవయవ దాత ద్వారా గరిష్టంగా ఎనిమిది మంది ప్రాణాలను కాపాడవచ్చని డా. ప్రసాద్ వివరించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా అవయవ దాతలుగా నమోదు చేసుకోవాలని, తమ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులలో కూడా అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.
అమర హాస్పిటల్ ఇటీవల జీవిత దాత మరియు మరణానంతర దాత అవయవ మార్పిడి సేవలను ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులు మరియు లైసెన్సులు పొందిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అంతిమ దశ అవయవ వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు నాణ్యమైన వైద్యం మరియు కొత్త ఆశను అందించగలమనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో భాగంగా డా. గౌరినేని ప్రసాద్ అవయవ దాన ప్రతిజ్ఞ చేసి, అవయవ దాతగా నమోదు చేసుకున్నారు. అవయవ దానాన్ని ప్రోత్సహించేందుకు తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.
కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. కె. శివపార్వతి అవయవ దాన ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి, తాను కూడా అవయవ దాతగా నమోదు చేసుకున్నారు. అవయవ దానం అనేది అనేక మంది ప్రాణాలను కాపాడగల గొప్ప సేవ అని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవయవ దాతలుగా నమోదు కావాలని ఆమె కోరారు.
ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, ట్రాన్స్‌ప్లాంట్ బృంద సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు. పలువురు అవయవ దాన ప్రతిజ్ఞ చేసి, అవయవ దాతలుగా నమోదు కావడం ద్వారా మరణానంతరం కూడా జీవితాన్ని పంచుకుందాం అనే సందేశానికి మద్దతు తెలిపారు.

# వెలుగు (SERP) ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపుపై హర్షం





**చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గారు, వెలుగు ఉద్యోగులు**

**కదిరి, ఆగస్టు,13, (విజన్ ఆంధ్ర)**
కదిరిలో పేదరిక నిర్మూలన సంస్థ వెలుగు (SERP) ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాలకు పెంచడంతో పాటు జీతాల పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన అభినందన సభలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు గౌ. శ్రీ కందికుంట వెంకటప్రసాద్ గారు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ , వెలుగు (SERP) ఉద్యోగులు కలిసి పాలాభిషేకం చేసి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు మానస పుత్రికగా వెలుగు (SERP) సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. పేదరిక నిర్మూలన, గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత కోసం వెలుగు సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.
వెలుగు (SERP) ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడంతో పాటు జీతాల పెంపు నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ఉద్యోగులకు మరింత భరోసా, ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.
SERP సంస్థకు 'వెలుగు'గా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి కృషి ఎంతో గొప్పదని వెలుగు సంస్థ అధికారులు, ఉద్యోగులు పేర్కొన్నారు.
వెలుగు సంస్థ, ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు హర్షం వ్యక్తం చేశారు.

# 34వ వార్డు పార్థసారథి కాలనీ నందు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్





**కదిరి, ఆగస్టు,13, (విజన్ ఆంధ్ర)**
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన 34వ వార్డు పార్థసారథి కాలనీ లో నిర్వహించిన డోర్ టు డోర్ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకున్న ఎమ్మెల్యే గారు, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్,34వ వార్డు నాయకులు నరసింహులు, శ్రీరాములు, గంగిశెట్టి, కిష్టప్ప, కూటమి నాయకులు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకులు కరమర్ల నారాయణ ఆచారి మృతికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నివాళులు

**కదిరి, ఆగస్టు,13, (విజన్ ఆంధ్ర)**
కదిరి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, 4వ వార్డు బూత్ ఇంచార్జ్ శ్రీ కరమర్ల నారాయణ ఆచారి గారు శివైక్యం చెందారు.విషయం తెలుసుకున్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు గౌ. శ్రీ కందికుంట వెంకటప్రసాద్ గారు వెంటనే వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నారాయణ ఆచారి గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.





# రైతుల ప్రయోజనాల కోసం 'కర్షక' యాప్ ఆధునిక సాంకేతికతతో వ్యవసాయానికి కొత్త దిశ

**కదిరి, ఆగస్టు,13, (విజన్ ఆంధ్ర)**

కదిరి పట్టణంలోని హిందూపురం రోడ్డులో ఉన్న వాయిస్ ఆఫ్ సిటిజన్ కార్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాంకేతికతను వినియోగిస్తూ రైతుల ప్రయోజనాల కోసం అందుబాటులోకి తీసుకురానున్న 'కర్షక' యాప్‌పై కదిరి నియోజకవర్గ వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొని 'కర్షక' యాప్ ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయడం, పంటలకు వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించడం, పంట నష్టాలను నివారించేందుకు అవసరమైన సూచనలు అందించడం, పంట దిగుబడిని పెంచే విధంగా రైతులకు శాస్త్రీయ సలహాలు అందించడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడం ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా... ఆధునిక సాంకేతికతతో కదిరి రైతాంగానికి మరింత అండగా నిలుస్తాం.





# ఎస్వీబీసీ చైర్మెన్ శ్రీధర్ వర్మకు అభినందనలు...



**తిరుపతి ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ) చైర్మన్ గా నియమితులైన శ్రీధర్ వర్మను బీజేపీ సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు తిరుపతి నగరంలోని తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన, కరపత్రాల పంపిణీ కార్యక్రమం

**కదిరి, ఆగస్టు,13, (విజన్ ఆంధ్ర)**

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి M. P. L హై స్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జన జాగృతి కదిరి వారు హె చ్ ఐ వి /ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. HIV నివారణ పద్ధతులు, పరీక్ష మరియు చికిత్స గురించి సమాచారాన్ని M. P. L హై స్కూల్ వీవర్స్ కాలనీ విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది.

కళంకాన్ని తగ్గించడం, సురక్షితమైన పద్ధతులను ప్రోత్సహించడం మరియు ప్రజలు పరీక్షలు చేయించుకుని సేవలను పొందేలా ప్రోత్సహించడం .హె చ్ ఐ వి/ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, నివారణ చర్యలు వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యమని ప్రాజెక్ట్ మేనేజర్ తిప్పేస్వామి తెలిపారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి

ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి, క్యూ అర్ కోడ్ గురంచి విద్యార్థులకు కు వివరించారు. ఈ కార్యక్రమం లో M.P. L హై స్కూల్ హెడ్ మాస్టర్ K శైలజ గారు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు అలాగే జన జాగృతి ప్రాజెక్ట్ మేనేజర్ ఇ శ్రీనివాసాలు, ORW శ్రీవాణి PE లు పాల్గొన్నారు.





# నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలి

**4,225 మంది ఓటర్లకు నోటీసుల జారీ..**

**33 పోలింగ్ కేంద్రాల్లో ధ్రువపత్రాల పరిశీలన**

**రామచంద్రపురం ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**



రామచంద్రాపురం మండలంలో సర్ 2026 ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసుల జారీ, పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఎమ్మార్వో మధుసూదన్‌రావు సూచించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలవ్యాప్తంగా మొత్తం 4,225 మంది ఓటర్లకు బీఎల్‌వోలు నోటీసులు అందించినట్లు తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు మండలంలోని 33 పోలింగ్ కేంద్రాల పరిధిలో నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు కేటాయించిన తేదీల్లో సంబంధిత అసలు ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఓటర్ల వివరాలు, ధ్రువపత్రాలను అధికారులు పరిశీలించనున్నట్లు తెలిపారు. నిర్ణీత తేదీల్లో సంబంధిత ఓటర్లు తప్పనిసరిగా హాజరై అవసరమైన పత్రాలను సమర్పించాలని ఎమ్మార్వో సూచించారు. నోటీసులు అందుకున్నప్పటికీ నిర్ణీత సమయంలో హాజరై ధ్రువపత్రాలు సమర్పించని వారి ఓట్లను నిబంధనల మేరకు తొలగించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో బీఎల్‌వోలు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నోటీసుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# రేణిగుంట గంగమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- ప్రశాంత వాతావరణంలో జాతర నిర్వహణకు అన్ని వర్గాలు సహకరించాలి
- ట్రాఫిక్ నియంత్రణ, భద్రతపై పోలీస్, రెవెన్యూ శాఖల ప్రత్యేక దృష్టి
- రేణిగుంట డీఎస్పీశ్రీనివాసరావు,ఎమ్మార్వో, ఎంపీడీవో ఆధ్వర్యంలో సమన్వయ సమీక్షా సమావేశం



**తిరుపతి, ఆగస్టు 13,(విజన్ ఆంధ్ర):**

రేణిగుంటలో ఈ నెల 17, 18, 19 తేదీల్లో నిర్వహించనున్న శ్రీ రేణిగుంట గంగమ్మ జాతరను అంగరంగ వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు అన్ని పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

రేణిగుంట గంగమ్మ ఆలయ ప్రాంగణంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, డీఎస్పీ ఆధ్వర్యంలో ఆటో, కార్ యూనియన్ ప్రతినిధులు, ఆలయ నిర్వాహకులు, వ్యాపారులు, ఇతర వర్గాలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ: జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రహదారులపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

వాహనాలను కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే నిలపాలని, ఆటో, కార్ డ్రైవర్లు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

ప్రధాన రహదారులను ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయవద్దని వ్యాపారులకు సూచించారు.

ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జాతర సమయంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిఘా ఉంచుతామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు, భక్తులు, వ్యాపారులు, వాహనదారులు అధికారులకు సహకరించి గంగమ్మ జాతరను ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో స్థానిక రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీసు అధికారులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# 72వ వార్షిక జాతీయ నాటకోత్సవాలలో బహుమతులు ప్రధానం



**తిరుపతి ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**

తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర నాట్య కళాపరిషత్,తిరుపతి వారి 72వ వార్షిక జాతీయ నాటకోత్సవాల లో మహతి ఆడిటోరియంలో సాంఘిక, పౌరాణిక పద్య నాటక గరుడ అవార్డ్ పోటీలలో భాగంగా ప్రకటించిన తుది పలితాలలో శ్రీ రామన్ ఫౌండేషన్, విజయవాడ వారి సాయిబాబా నాట్య మండలి వారి పద్య నాటకం "ఖడ్గ తిక్కన" ఉత్తమ హాస్యనటుడు, స్పెషల్ జ్యూరీ అవార్డు గెలుచుకున్నది. పద్య నాటిక విభాగం లో రామన్ ఫౌండేషన్ వారి "కృష్ణవేణి మాత" నాటిక ద్వితీయ ఉత్తమ బహుమతిని, ఉత్తమ రచన, ఉత్తమ దర్శకత్వం గాను డా. పి. వి. యన్.కృష్ణ గెలుపొందారు. కృష్ణవేణి మాత నాటకం లో నటించిన యమధర్మరాజు గా నటించిన సాయి శంకర్ ప్రోత్సాహక బహుమతిని, ఉత్తమ రంగాలంకరణ గాను శ్రీకాంత్ అవార్డులు గెలుచు కొన్నారు. అవార్డు ఫంక్షన్ కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి, సుగుణమ్మ, రవి, కొత్తపల్లి మునిరత్నం, చిన్నంగారి రమణ, గుండాల గోపినాథ్ చేతుల మీదుగా అవార్డులు అందుకొన్నారు. యువ కళాకారుడు సాయిశంకర్ ను , దర్శకత్వం వహించిన డా.పివియన్ కృష్ణ ని, ఇవటూరి ప్రసాద్ ని , కుమారి కుసుమకుమారిలను జియస్ ఫౌండేషన్ అధ్యక్షులు డా.జి.యస్.ప్రసాద్ సత్కరించి అభినందనలు తెలిపారు.

# ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి సానుకూల స్పందన



**రేపల్లె, ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ సీనియర్ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు రేపల్లె నియోజకవర్గం ఓల్డ్ టౌన్ పరిధిలోని 18/4వ బూత్, 4వ వార్డులో గత నెల 27వ తేదీ నుంచి ఇంటింటా తెలుగుదేశం (డిటుడి) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సహాయ సహకారాలపై ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వారి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని నిర్వాహకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు వివిధ విధాలుగా సహాయ సహకారాలు అందుతున్నాయని పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని, వారి నుంచి వస్తున్న స్పందన తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని టీడీపీ నాయకులు ఎన్ వి ఉమామహేశ్వర రావు, శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇంటింటా పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడమే డి2డి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ కార్యక్రమాన్ని కొనసాగించి ప్రజలతో మరింత సన్నిహితంగా మమేకమవుతామని నాయకులు వెల్లడించారు.

# ట్యాంక్‌బండ్‌పై లచ్చన్న విగ్రహం.

- 16న ఆవిష్కరణ.. భారీ ర్యాలీ
- ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలి.
- కేసన శంకరరావు

**తెనాలి ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**

బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు బాంధవుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని తెనాలి ట్యాంక్‌బండ్‌పై ఈనెల 16న ఆవిష్కరించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. లచ్చన్న జయంతి సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామని, గౌడలు, బీసీలు, లచ్చన్న అభిమానులతోపాటు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెనాలిలోని జిల్లా గౌడ సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లచ్చన్న 17 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలోకి ప్రవేశించి మహాత్మాగాంధీ పిలుపుతో ఉప్పు సత్యాగ్రహం, శాసనోల్లంఘన, విదేశీ వస్తు బహిష్కరణ, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారని శంకరరావు తెలిపారు. హరిజనవాడల్లో హరినామ సంకీర్తనలు నిర్వహిస్తూ ఆలయ ప్రవేశానికి కృషి చేసి అంటరానితనం నిర్మూలనకు పాటుపడ్డారని పేర్కొన్నారు. జై ఆంధ్ర ఉద్యమం ద్వారా పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటుపై ఆనాడే పోరాడిన దూరదృష్టి కలిగిన నాయకుడన్నారు. గీత కార్మికుల ఐక్యతతోపాటు గౌడ, బీసీ వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, వి.వి.గిరి, ఆచార్య ఎన్.జి.రంగా తదితర జాతీయ నాయకులతో కలిసి లచ్చన్న స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, పలుమార్లు జైలు జీవితం అనుభవించారని గుర్తుచేశారు. ఆయన సాహసం, కార్యదక్షతకు మెచ్చిన ప్రజలే 'సర్దార్' అనే గౌరవ బిరుదును అందించారని తెలిపారు. లచ్చన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. లచ్చన్న ఆశయాలను నేటి తరానికి చేరువ చేయడంతోపాటు బీసీల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గంలో పయనించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తుళ్లూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ 16న మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా గౌడ సంఘం కార్యాలయం నుంచి ట్యాంక్‌బండ్‌పై లచ్చన్న విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, బీసీ, గౌడ సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. సమావేశంలో చెన్ను శ్రీనివాసరావు, కేసన కోటేశ్వరరావు, కేసన సోములు, కుంభం బాలాజీ, బెల్లంకొండ సురేష్, పంది నారాయణ, వాకా సాంబశివరావు, ఉప్పాల వెంకట్రావు, తుళ్లూరు మాధవరావు, కంచర్ల బాబురావు, చెన్ను సురేష్ (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ ను వీడి వైస్సార్సీపీ లోచేరిన కదిరి రూరల్ మోటుకు పల్లి పంచాయతీ టీడీపీ కార్యకర్తలు





**కదిరి, ఆగస్టు,13, (విజన్ ఆంధ్ర)**

కదిరి వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్. మక్బుల్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ చేరిన మోటుకు పల్లి పంచాయతీ T. D. P. కార్యకర్తలు ఉరాతి ఆంజనేయులు, ఉరాతి లక్ష్మి దేవి, ఉరాతి సంతోష్,
B.గోవిందమ్మ, S. ఎల్లప్ప, స్. చలపతి, చెరువు రుద్ర, తదితరులు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మోటుకు పల్లి పంచాయతీ నాయకులు కృష్ణా నాయక్ గారు,పి. రవీంద్ర రెడ్డి గారు,పి. రాంప్రసాద్ రెడ్డిగారు , జి. లోకేష్ యాదవ్గారు , పి. జయరాం రెడ్డి గారు,పి. శ్రీనాథ్ రెడ్డి గారు, వి. సోమశేఖర్ రెడ్డి గారు,ఆర్. శివారెడ్డి గారు, బి. గోపాల్ నాయక్, ఏమ్. బాలాజీ నాయక్, బి. రాజేష్ నాయక్, జయంత్, నారాయణ స్వామి, సుదర్శన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో ఒత్తిడి దూరం..



**మంగళగిరి ఆగస్ట్ 13 (విజన్ ఆంధ్ర)**

కృష్ణాయపాలెం లోని గంటా ప్రకాశరావు నివాస గృహం ఆవరణలో గురువారం శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత యోగశిక్షణా శిబిరం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా పెదవడ్లపూడి గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ యోగ సాధకులు అన్నే చంద్రశేఖర్, శ్రీమతి పద్మలత దంపతులు హాజరై యోగా శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడారు. ప్రస్తుత ఆధునిక యుగంలో ఉరుకులు, పరుగులతో కూడుకున్న జీవన విధానంలో ప్రతి ఒక్కరికి ఒత్తిడి, అశాంతి పెరిగి పలు శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ప్రాణాయామం, ధ్యానం వలన ఒత్తిడి దూరమై మానసిక ప్రశాంతత కలిగి సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. యోగ సాధన చేసి పిల్లలకు కూడా యోగ పై ఆసక్తిని పెంపొందించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగ, ధ్యానం చేయడం ద్వారానే పరిపాలనలో విరామం లేకుండా పనిచేస్తున్నారని, మీరు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగ సేవ కేంద్రం ప్రతినిధి రంగలత (కీర్తి యోగి మాతాజీ) యోగ సాధకులు గంటా విజయలక్ష్మి, అమ్మాజీ, కొరిటాల సుగుణ, అరుణ, మాధవి, సంపూర్ణ, సుజాత, లోహిత, అలపర్తి శారద తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
శుక్రవారం 14-8-2026

## ఎగువపల్లి గంగమ్మ గుడికి రూ.లక్ష విరాళం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, ఆగస్టు,13, (విజన్ ఆంధ్ర)**
కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం బూరుగుపల్లి పంచాయతీ పరిధిలోని ఎగువపల్లి గ్రామ గంగమ్మ గుడి అభివృద్ధి కోసం కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ రూ.1,00,000/- విరాళాన్ని అందించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గారి సూచన మేరకు ఈ విరాళాన్ని ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రెడ్డి భాష అన్న గారి చేతుల మీదుగా గ్రామ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ఆలయ అభివృద్ధికి సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## నీళ్లవాళ్లపల్లిలో, ఎన్ వై పి ఎస్ ఎన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం..నిసార్ యాసీన్



**కదిరి, ఆగస్టు,13, (విజన్ ఆంధ్ర)**
కదిరి నియోజకవర్గం పరిధిలోని,నల్లచెరువు మండలంలోని మధ్యమడుగు పంచాయతీ పరిధిలోని నీళ్లవాళ్లపల్లి గ్రామంలో ఈరోజు సిమ్స్ హాస్పిటల్ అధినేత నిసార్ యాసీన్ , NYPSN ఫౌండర్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని అవసరమైన వైద్య సలహాలు, మందులు అందించడం జరిగింది.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సిమ్స్ హాస్పిటల్ & NYPSN ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నారు.ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం సేవ... ప్రతి గ్రామానికి వైద్యం చేరే వరకు మా సేవ కొనసాగుతుంది.

## వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం

**చౌటుప్పల్, ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**
టీవీ, సెల్‌ఫోన్, బెట్టింగ్ గేమ్స్ తదితర వ్యసనాలకు యువత, ప్రజలు బానిసలుగా మారకుండా అవగాహన కల్పించేందుకు 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమం చేపట్టారు. బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నారు.భారతదేశంలో 5,000కు పైగా బ్రాంచ్‌లు, విదేశాల్లో 150కి పైగా కేంద్రాలతో సేవలందిస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థలో భాగంగా చౌటుప్పల్ బీసీ కాలనీ 10వ వార్డులోని బ్రహ్మకుమారి రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చౌటుప్పల్ మండలం లక్కారంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ కాలేజీకి వెళ్లి విద్యార్థులకు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వ్యసనాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప రాణి మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి భారతదేశానికి పునాది అని అన్నారు. యువత అన్ని రకాల వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ తమకు తాము ప్రతిజ్ఞ చేసుకోవాలని సూచించారు. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి స్వర్ణలత, సత్యనారాయణ, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**రేపల్లె, ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**
అనారోగ్య కారణాలతో వైద్య చికిత్స పొందుతున్న బాల నాగలక్ష్మికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.61,043 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గారి చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మంత్రి గారి సోదరులు అనగాని శివప్రసాద్ లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి కుటుంబ సభ్యులు మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పాత మున్సిపల్ భవనం కూల్చివేతకు వేలం

**తెనాలి, ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**
తెనాలి పురపాలక సంఘానికి చెందిన పాత మున్సిపల్ భవనాన్ని కూల్చివేసి, అనంతరం లభించే ఇనుము, స్టీల్, కలప, తలుపులు, కిటికీలు, ఇటుకలు, డెబ్రిస్ తదితర సామగ్రిని బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జె. రామా అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 14న ఉదయం నుంచి సాయంత్రం వరకు సీల్డ్ కవర్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన కాంట్రాక్టర్లు, సంస్థలు, ఆసక్తి ఉన్న వారు వేలంలో పాల్గొనవచ్చన్నారు. వేలానికి సంబంధించిన నిబంధనలు, ఇతర వివరాల కోసం తెనాలి పురపాలక సంఘ రెవెన్యూ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు నిబంధనల మేరకు వేలంలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రామా అప్పలనాయుడు కోరారు.

## భారీ మానవాకృతితో స్వాతంత్ర్య వేడుకలకు సన్నద్ధం.

**తెనాలి ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని తెనాలిలోని నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ హైస్కూల్ వినూత్న ప్రదర్శనకు సిద్ధమైంది. వందలాది మంది విద్యార్థులతో పాఠశాల ప్రాంగణంలో ఆగస్టు 15 ఎన్‌సీఆర్ఎన్ఎంహెచ్ఎస్ తెనాలి' అనే భారీ మానవాకృతిని రూపొందించారు.దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేసి ఈ ఆకృతిని సిద్ధం చేశారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థుల్లో దేశభక్తి, ఐకమత్యం, క్రమశిక్షణ, జాతీయ భావాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి. వ్యాయామ ఉపాధ్యాయుడు, ఎన్‌సీసీ, స్కౌట్ మాస్టర్ స్వామి కొపనాతి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.వందలాది మంది ఒకే క్రమంలో నిలిచి భారీ ఆకృతిని ఆవిష్కరించనుండటం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు, ఎన్‌సీసీ క్యాడెట్ల విన్యాసాలు నిర్వహించనున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొననున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని విద్యార్థుల్లో నింపేలా వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తెనాలి ఆగస్టు 23 (విజన్ ఆంధ్ర)**
లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనుల నేపథ్యంలో శుక్రవారం మారీస్పేట, మఠం బజార్, ఎరువుల కొట్టు బజార్, ఖాన్‌స్ట్రీట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈఈ బోరుగడ్డ అశోక్‌కుమార్ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందన్నారు. వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి : తహశీల్దార్

**కర్లపాలెం ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**
ప్రతి ఇంటి మీద జాతీయ పతాకం ఎగురవేయాలని కర్లపాలెం తహశీల్దార్ డి రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం బాపట్ల జిల్లా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ (యన్ డబ్ల్యు సి) వారు 100 మీటర్ల భారీ జాతీయ పతాకాన్ని కర్లపాలెం లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఎన్ డబ్ల్యు సి బాపట్ల జిల్లా చైర్మన్ ఆవల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ఎమ్మార్వో, ఎంపీడీవో ముఖ్య అతిథులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లుమాట్లాడుతూ దేశాన్ని , పర్యావరణం, పకృతిని కాపాడుకోవాలని అన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ జాతీయ పతాకము యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షులు తాండ్ర



సాంబశివరావు మాట్లాడుతూ దేశ సేవ ఎంతో సంతృప్తి ఇచ్చింది అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పాల కేంద్రం వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి, మహా నాయకులను త్యాగాలను స్మరించుకుంటూ, త్రివర్ణ పతాకం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎన్ డబ్ల్యు సి డైరెక్టర్లు ఇన కొల్లు పోలీసురావు, నరసింహారావు, ప్రసాదరావు, స్థానిక టిడిపి నాయకులు వేణు రాజు, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయ శ్రీ, డిప్యూటీ ఎంపీడీవో పద్మావతి, అంబేద్కర్ సేవాసమితి గౌరవ అధ్యక్షులు మందపాటి పరమానంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు తమ శారీరక, మానసిక ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు దైనందిన జీవితంలో అలవరుచుకోవాలి.....**

**బాపట్ల ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**
బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈసీఈ విభాగం వారు విద్యార్థినులకు శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానీకి బాపట్ల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, బాపట్లకు చెందిన డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ బి. కృష్ణారెడ్డి హాజరై విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు తమ శారీరక, మానసిక ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్ర పొందడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, పరీక్షల భయం మరియు భావోద్వేగ సమస్యలను గుర్తించి వాటిని నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా ఆరోగ్య నిపుణులతో మాట్లాడాలని సూచించారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక



ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమైనదని వివరించారు.యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో మెరుగైన వ్యక్తిగత మరియు వృత్తిపరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సందేహాలకు సమాధానాలు అందిస్తూ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు ముఖ్యమైన సూచనలు చేశారు.విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది.కళాశాల ప్రిన్సిపల్ డా హిమబిందు మాట్లాడుతూ విద్యార్థినుల్లో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనశైలి పై అవగాహన పెంపొందిందని కళాశాల ప్రిన్సిపల్ డా హిమబిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం కార్యదర్శుల తో సమీక్ష....

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సచివాలయ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలి.....**
**- అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు పెన్షన్ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి.....**
**- అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దూరం కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.....**

**బాపట్ల ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, బాపట్ల జిల్లా కలెక్టర్, ప్రత్యేకాధికారి బాపట్ల పురపాలక సంఘం వారి సూచనలను అనుసరించి బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరం నందు గురువారం సచివాలయ కార్యదర్శుల తో మున్సిపల్ కమిషనర్ యం.హాసిని సంక్షేమ పథకాల పై అమలుపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల పై పథకాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు, అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు తదితర అంశాలపై కమిషనర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు వస్తున్న ఐవీఆర్ కాల్స్‌పై కూడా ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఐవీఆర్ కాల్స్ ద్వారా లబ్ధిదారుల నుంచి అందుతున్న స్పందనను పరిశీలించి, అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సచివాలయ పరిధిలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సచివాలయ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు పెన్షన్ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పెన్షన్ పొందుతున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా



పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఎటువంటి కారణంతోనూ అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలో నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, ప్రతి పథకం పురోగతిని శాఖల వారీగా నిరంతరం సమీక్షించాలని కమిషనర్ యం.హాసిని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ కె.రాధ, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్లు విద్యార్థుల వ్యక్తిత్వాలకు సూచనలు

**బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.ప్రసూన రాణి**







**బాపట్ల ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**
దేశంలోని యువతను దేశభక్తి గల పౌరులుగా అభివృద్ధి చేయడంలో ఎన్.సి.సి.ప్రముఖపాత్ర పోషిస్తుందని, విద్యార్థులు కేవలం భారత సాయుధ దళాలలో చేరడమే లక్ష్యంగా కాకుండా క్రమశిక్షణ గల వ్యక్తులుగా తమను తాము తీర్చిదిద్దుకునేందుకు ఎన్.సి.సి.లో చేరాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి.ప్రసూన రాణి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన ఎన్.సి.సి. 'బి' మరియు 'సి' సెర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సర్టిఫికెట్లు విద్యార్థుల మానసిక వ్యక్తిత్వాలకు సూచనలని, రక్షణ రంగంలో ఉద్యోగాలకు అదనపు అర్హతలని పేర్కొన్నారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్, రిలయన్స్ గ్లోబల్ కార్పొరేట్ సెక్యూరిటీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు 'సి' సర్టిఫికేషన్ ఉన్న క్యాడెట్‌లకు అనేక ప్రయోజనాలు కల్పిస్తాయన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేసిన 22 ఆంధ్ర బెటాలియన్, తెనాలి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ భారత సాయుధ దళాల అంతర్భాగమైన ఎన్.సి.సి. ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగులతో కూడిన ట్రై-సర్వీసెస్ ఆర్గనైజేషన్గా స్వచ్ఛందంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు శిక్షణకోసం ఏర్పాటు చేయబడిందని, ఉన్నత పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలలో ఆసక్తి గల విద్యార్థులను క్యాడెట్లుగా ఎంపిక చేసి, వారికి చిన్న ఆయుధాలు, డ్రిల్లో ప్రాథమిక సైనిక శిక్షణ ఇస్తుందని, ఎన్.సి.సి. 'సి' సర్టిఫికేషన్ వలన బి.యస్.ఎఫ్., సి.ఐ.ఎస్.ఎఫ్., సి.ఆర్.పి.ఎఫ్., ఎస్.ఎస్.బి. మొదలైన పారామిలిటరీ దళాల నియామకాలలో 1015 బోనస్ మార్కులు లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.సి.సి. అధికారి డా.జి.వినయ్ కుమార్, ఎన్.సి.సి.కేడెట్లు తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఎమ్మెల్యే సాంబన్న అభయహస్తం.....

**- ఒక్కరోజులోనే రూ.4 లక్షల సాయం అందించిన ఎమ్మెల్యే ఏలూరి**

**పర్చూరు ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**
ఆ కుటుంబం కళ్లలో ఆందోళన... గుండెల్లో దిగులు. ఇంటిపెద్ద ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తుంటే, ఏం చేయాలో పాలుపోని స్థితి. చికిత్సకు కావాల్సిన డబ్బు ఎక్కడి నుంచి తేవాలో తెలియని అయోమయం. ఇలాంటి కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా నిలిచారు ఎమ్మెల్యే ఏలూరి.చిన్నగంజాం మండలం, చిన్నగంజాం గ్రామానికి చెందిన గంట నాగరాజు కొంతకాలంగా అధిక రక్తపోటు, మూత్రపిండ వ్యాధి, హైపర్ కలేమియాతో బాధపడుతున్నారు. ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు ఆయనను గుంటూరులోని రమేష్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు వెంటనే అత్యవసర చికిత్స చేయించాలని సూచించారు. ఇంటిపెద్ద ప్రాణం మీదకు వచ్చిందన్న భయం ఒకవైపు, శస్త్రచికిత్స ఖర్చు భరించలేని ఆర్థిక పరిస్థితి మరోవైపు కుటుంబాన్ని కుంగదీశాయి.

ఏం చేయాలో తోచని స్థితిలో ఆ కుటుంబ సభ్యులు స్థానిక



నాయకులతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ను ఆశ్రయించారు. బాధిత కుటుంబం పడుతున్న వేదనను అర్థం చేసుకున్న ఆయన, ఆలస్యం చేయకుండా తక్షణమే ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ రాశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్‌ఓసీ ద్వారా రూ.4 లక్షల చెక్కు ఒక్కరోజులోనే మంజూరయ్యేలా చొరవ తీసుకున్నారు. డబ్బు లేక చికిత్స ఆగిపోతుందేమోనన్న భయంతో ఉన్న ఆ కుటుంబానికి, ఎమ్మెల్యే సాంబన్న చూపిన ఈ మానవత్వం కొండంత అండగా నిలిచింది. నిరుపేదల కష్టాల్లో వెంటనే స్పందించి, సకాలంలో సాయం అందించడంలో ఏలూరి చూపిస్తున్న చొరవను స్థానికులు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.

# ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులు ఆగస్టు 15లోగా ఈ-కెవైసి పూర్తి చేసుకోవాలి -

## జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ. జగన్ మోహన రావు



**బాపట్ల ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**

బాపట్ల జిల్లాలోని ఎల్పీజీ గ్యాస్ వినియోగదారులందరూ తమ గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించిన ఈ-కెవైసి ప్రక్రియను ఆగస్టు 15, 2026లోగా తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ. జగన్ మోహన రావు సూచించారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు గ్యాస్ ఏజెన్సీలు/డిస్ట్రిబ్యూటర్ల వద్ద లేదా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల అధికారిక డిజిటల్ వేదికల ద్వారా ఈ ప్రక్రియ జరుగుతోంది. జిల్లాలో మొత్తం 3,53,331 గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 3,27,640 మంది ఈ-కెవైసి పూర్తి చేసుకున్నారు. ఇంకా 25,691 మంది పూర్తి చేసుకోవాల్సి ఉంది.

ఈ-కెవైసి పూర్తి చేసే విధానం:

వినియోగదారులు తమ ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో సంబంధిత మొబైల్ అప్లికేషన్ల ద్వారా ఈ-కెవైసి పూర్తి చేసుకోవచ్చు:

Indian Oil వినియోగదారులు:
Indian Oil One App
Bharat Petroleum వినియోగదారులు: Hello BPCL App
Hindustan Petroleum వినియోగదారులు: న్రూ ౧ుఖఒ ూాజాజాలేదా సమీపంలోని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాన్ని సంప్రదించి బయోమెట్రిక్ ద్వారా కూడా పూర్తి చేసుకోవచ్చు.

చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా ఈ-కెవైసి పూర్తి చేసుకోవాలని, గడువులోగా పూర్తి చేయని కనెక్షన్లపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని పౌర సరఫరాల అధికారి తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ యోగా పోటీలకు ఎస్ ఎన్ జి హెచ్ విద్యార్థుల ఎంపిక....

### అమరావతి బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగే U-17 సెలక్షన్స్‌కు ఎంపిక...




**పిట్టలవానిపాలెం ఆగస్ట్ 13 (విజన్ ఆంధ్ర)**

బాపట్ల పట్టణంలోని స్థానిక ఎస్ ఎన్ జి హెచ్ స్కూల్ విద్యార్థినులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. అమరావతి బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరగనున్న యు-17 రాష్ట్ర స్థాయి యోగా సెలక్షన్స్‌కు చీమలదిన్నె మైథిలి, యం. రాజేశ్వరి అర్హత సాధించారు. వీరిద్దరూ జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో ప్రతిభ కనబరచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు.రెండు విభాగాల్లోనూ సత్తా చాటారు. ట్రెడిషనల్ యోగ విభాగంలోను చీమలదిన్నె. మైథిలి, యం రాజేశ్వరి ఆర్టిస్ట్ యోగ పెయిర్ (Artistic Yoga Pair) విభాగంలోను రాష్ట్ర స్థాయి సెలక్షన్స్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓ ప్రకటన లో తెలిపారు. ఈ విజయంపై పాఠశాల హెచ్ ఎం కె. సునీత కృష్ణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# ఎల్ఆర్ఎస్ కు అందిన దరఖాస్తులను 17 లోపు నూరు శాతం పరిష్కరించాలి : సిటీ ప్లానర్ రాంబాబు.



**గుంటూరు, ఆగస్ట్ 13. (విజన్ ఆంధ్ర)**

గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో లే అవుట్ రెగ్యులేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్)కు అందిన దరఖాస్తులను ఈ నెల 17లోపు నూరు శాతం పరిష్కరించాలని సిటీ ప్లానర్ రాంబాబు స్పష్టం చేశారు. నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ ఆదేశాల మేరకు గురువారం నగర పాలక సంస్థలోని కాన్ఫరెన్స్ హాల్ నందు పట్టణ ప్రణాళిక అధికారులు మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సమావేశం నందు తొలుత వార్డ్ సచివాలయాల వారీగా ప్లానింగ్ కార్యదర్శులు తమ లాగిన్ లలోని లే అవుట్ రెగ్యులేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) అప్లికేషన్ల వివరాలు మరియు ఇన్ ప్రిన్సిపల్ లేఔట్ ప్యాట్రన్ (ఐ.పి.ఎల్.పి) దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిటీ ప్లానర్ మాట్లాడుతూ, ఈ నెల 15 లోగా ఐ.పి.ఎల్.పి మరియు 17 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఎటువంటి తప్పులు లేకుండా నూరు శాతం పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో సమస్యలు సందేహాలు ఏమైనా ఉంటె అధికారులను సంప్రదించి, సందేహాలను నివృత్తి చేసుకొని సదరు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నగరంలో ఆక్రమణల తొలగింపు పై కార్యదర్శులు మరియు బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఈ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ప్రతి రోజు జరగాలన్నారు. ముఖ్యంగా ప్రజల వద్ద నుండి వచ్చే పిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, వాటిని నిర్దేశిత సమయానికి పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఏసిపిలు రెహ్మాన్, జకీరా, టిపిఎస్ లు, టిపిబిఓలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడు పులివెందులకు ఇన్చార్జి మంత్రి సవిత



**కడప, ఆగస్టు13 (విజన్ ఆంధ్ర)**

పులివెందులలో ఒక రోజు పర్యటన నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత శుక్రవారం జిల్లాకు రానున్నారు. రోజంతా పులివెందులలో జరిగే పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొంటున్నట్లు మంత్రి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. శుక్రవారం ఉదయం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నుంచి జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రోడ్డు మార్గంలో పులివెందులకు రానున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగే ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి అదే అతిథి గృహంలో జిల్లాలో జరుగుతున్న ఆర్ అండ్ బి పనులపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి సమీక్షించనున్నారు. సాయంత్రం 4.15 గంటల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలతో భేటీ కానున్నారు. సమావేశానంతరం ఇన్చార్జి మంత్రి సవిత తిరిగి పెనుకొండకు బయలుదేరనున్నట్లు ఆ ప్రకటనలో మంత్రి కార్యాలయం తెలిపింది.

# ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితా తయారీకి చర్యలు తీసుకుంటున్నాం : జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

**బాపట్ల ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**

ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితా తయారీకి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. ఎస్ ఐ ఆర్ ఐ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఈనెల 22, 23, 29, 30 తేదీలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. తుది జాబితా తయారీ కొరకు అభ్యంతరాల స్వీకరణ, తప్పులు, పొరపాట్లు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఎస్ ఐ ఆర్ సర్వే తదుపరి జిల్లాలో నూతనంగా 155 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. గతంలో జిల్లా వ్యాప్తంగా1,212 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 1,367 కు చేరిందన్నారు. అదనంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు బిఎల్ఓ లను నియమించామన్నారు. ఎస్ ఐ ఆర్ సర్వేకు ముందు జిల్లాలో 10,50,605 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. సర్వే అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితాలో




9,40,378 మంది ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ల జాబితా సర్వేలో 10 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేశామని కలెక్టర్ తెలిపారు. మరో 1.59 లక్షల మంది ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. రాజకీయ పార్టీలు, అధికారుల సహకారంతో ఈ ప్రక్రియ జయప్రదంగా నిర్వహించామన్నారు. మిగిలిన వి అత్యంత వేగంగా పూర్తి చేస్తామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు, బిఎల్ఎల



సహకారం ఉండాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ లవన్న, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, సిపిఎం పార్టీ నాయకులు గంగయ్య, ఆమ్ ఆత్మీ పార్టీ నాయకులు ఆట్ల బాలాజీ రెడ్డి, వైసీపీ పీ టిడిపి నాయకులు గౌస్ బాషా, వైసీపీ నాయకులు ఐ.మాల్యాద్రి, జనసేన పార్టీ నాయకురాలు మాధురి, తదితరులు పాల్గొన్నారు.

# "ప్రతి పౌరుడు సమాజం కోసం తనవంతు బాధ్యత నిర్వర్తిస్తే సరిహద్దులోని సైనికుడితో సమానమే ఎమ్మెల్యే గళ్ళా మాధవి.

**గుంటూరు, ఆగస్ట్ 13. (విజన్ ఆంధ్ర)**

సమాజం కోసం చిన్న బాధ్యత అయినా, నిర్వర్తించే ప్రతి ఒక్కరూ దేశ సేవలో ఉన్న సైనికుల్లాంటి వారేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వ్యాఖ్యానించారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వారోత్సవాల సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్ర (బైక్ ర్యాలీ) ఘనంగా జరిగింది. శ్రీనివాసరావుపేటలోని ఎమ్మెల్యే కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ భారీ బైక్ ర్యాలీ చుట్టుగుంట, నగరంపాలెం, ఎత్తురోడ్డు మీదుగా సంపత్ నగర్‌లోని రామనామ క్షేత్రం ఎదురుగా ఉన్న భారతమాత విగ్రహం వద్దకు చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే గళ్ళా మాధవి భారతమాత విగ్రహానికి పూలమాలలు సమర్పించి, ఎన్డీయే కూటమి నేతలతో కలిసి జాతీయ గీతం జనగణమన ఆలపించారు. వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొనడంతో తిరంగా యాత్ర విజయవంతమైంది. ఈ తిరంగా యాత్రలో ఎన్డీయే కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, యువత, మహిళలు, దేశభక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భారతమాతకు జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవాలను జరుపుకోవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఎన్నో సంక్షోభాలు, యుద్ధాలు, సవాళ్లను అధిగమించి భారతదేశం నేడు ప్రపంచ పటంలో ఒక ఐకానిక్ దేశంగా నిలవడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు, వీరుల త్యాగాలు ఉన్నాయని పేర్కొన్నారు. వారి త్యాగఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులను ఆస్వాదిస్తున్నామని తెలిపారు.

భారతదేశం ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సి ఉందని, దేశ అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్న సైనికులు, దేశంలో శాంతి భద్రతలను కాపాడుతున్న పోలీసుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఒక మొక్క నాటడం నుండి సమాజ అభివృద్ధికి దోహదపడే ప్రతి చర్య దేశభక్తికి నిదర్శనమని చెప్పారు. భావితరం దేశ గౌరవాన్ని మరింత పెంచే విధంగా చైతన్యవంతంగా, బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని కోరారు. రానున్న రోజుల్లో భారతదేశం మరెన్నో అద్భుత విజయాలను సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేసే గొప్ప సంకల్పాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి జాతీయ జెండాను అందించి, దేశభక్తి భావాన్ని మరింత బలపరిచే కార్యక్రమంగా దీనిని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ తిరంగా యాత్రను భారతమాత విగ్రహం వద్ద ముగించి, సమాజ అభివృద్ధి కోసం ప్రతి భారతీయుడు తనవంతు కృషి చేయాలనే ప్రతిజ్ఞ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు, సమాజం, దేశం కోసం సేవా భావంతో ముందుకు






రావాలని పిలుపునిచ్చారు.

# అబ్దుల్ కలాం ఆశయాలతో యువత ముందుకు సాగాలి :ఎమ్మెల్యే గళ్ళా మాధవి.



**గుంటూరు, ఆగస్ట్ 13. (విజన్ ఆంధ్ర)**

భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. గురువారం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, కలాం జీవిత చరిత్ర పుస్తకావిష్కరణతో పాటు విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అబ్దుల్ కలాం జీవిత చరిత్రను పుస్తక రూపంలో తీసుకువచ్చి యువతకు అందించడం ద్వారా ఆయన విలువలు, సేవా భావం, దేశభక్తి తదితర అంశాలను కొత్త తరాలకు పరిచయం చేస్తున్నారని తెలిపారు. కలాం పేరుతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలన్న సంకల్పం ఎంతో గొప్పదని కొనియాడారు.

గుంటూరులో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై గత ఏడాదికాలంగా ఫౌండేషన్ ప్రతినిధులు కృషి చేస్తున్నారని, ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా అమలు అయ్యేలా తాము పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అబ్దుల్ కలాం జీవితం నుంచి తాను ఎక్కువగా నేర్చుకున్న సందేశం "ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి" అన్న సూత్రమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కలలు కనడం, లక్ష్యాలను సాధించడం, నిరంతరం శ్రమించడం వంటి అనేక విలువలను కలాం బోధించినప్పటికీ, వినయం ఆయన జీవితంలో అత్యంత గొప్ప లక్షణమని అన్నారు. జీవితంలో ఎదుగుదలకు అంతం ఉండదని, ఒక లక్ష్యం చేరుకున్నాక మరో లక్ష్యం ఎదురుచూస్తూ ఉంటుందని చెప్పారు. సమాజానికి సేవ చేసే అవకాశాలు ఎప్పటికీ ముగియవని, కలాం చివరి శ్వాస వరకు దేశం కోసం ఆలోచించి పనిచేసిన మహనీయుడని గుర్తు చేశారు.

యువతనే దేశ భవిష్యత్తుకు ప్రతిరూపమని, వారి ఆలోచనలే భారతదేశ ఆలోచనలుగా మారుతాయని తెలిపారు. అందుకే యువత మంచి ఆలోచనలతో, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. పేదరికం, కులం, మతం, పరిస్థితులు ఏవీ విజయానికి అడ్డంకులు కావని, సంకల్పం మరియు కృషి మాత్రమే విజయానికి అసలైన మూలమని కలాం జీవితం నిరూపించిందన్నారు. నేటి యువతకు అపార అవకాశాలు ఉన్నప్పటికీ, సామాజిక మాధ్యమాల ప్రభావంతో కొంతమంది తమ సామర్థ్యాలను పరిమితం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా అనే బంధనంలో చిక్కుకోకుండా, స్వేచ్ఛగా ఆలోచిస్తూ, తమ ప్రతిభకు రంగులు అద్దుకుని జీవితంలో ఎగరాలని యువతకు సూచించారు.

ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవిత చరిత్రను తప్పనిసరిగా చదవాలని కోరిన ఎమ్మెల్యే, ఆ పుస్తకం యువతలో స్ఫూర్తిని నింపి సమాజానికి సేవ చేయాలనే తపనను పెంచుతుందని అన్నారు. పుస్తకం చదివిన ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో సమాజానికి ఏదో ఒక విధంగా ఉపయోగపడతారని తనకు నమ్మకం ఉందన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం నేడు అత్యంత వేగంగా ఎదుగుతున్న దేశాలలో ఒకటిగా నిలిచిందని, సామాజిక మాధ్యమాల్లో కనిపించే ప్రతికూల ప్రచారాన్ని మాత్రమే నమ్మకుండా దేశం సాధించిన విజయాలను కూడా యువత తెలుసుకోవాలని సూచించారు. ఇతర దేశాల్లోని మంచి విధానాలను అధ్యయనం చేసి భారతదేశంలో అమలు చేసే దిశగా ఆలోచించాలే గానీ, విదేశాలపై మోజు పెంచుకోవద్దని హితవు పలికారు.

తాము కూడా అబ్దుల్ కలాం వంటి మహనీయుల కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వ సహకారంతో అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, మహనీయుల ఆశయాలను అభిమానించే వ్యక్తిగా ఈ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యావేత్తలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన జననాయకుడు. కొత్త తరానికి స్ఫూర్తి కన్నా లక్ష్మీనారాయణ : ఎమ్మెల్యే గళ్ళా మాధవి.

**గుంటూరు, ఆగస్ట్ 13. (విజన్ ఆంధ్ర)**

జనం మెచ్చిన జననాయకుడు, కొత్త తరానికి స్ఫూర్తి కన్నా లక్ష్మీనారాయణ అని, ఆయన సేవలు రాజకీయాలకు ఎన్సైక్లోపీడియా లాంటివని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్‌లోని శ్రీ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యారు. తొలుత కన్నవారితోటలోని శ్రీ కన్నా లక్ష్మీనారాయణ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కను బహూకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం జన్మదిన వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, కన్నా లక్ష్మీనారాయణ కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన జననాయకుడని పేర్కొన్నారు.రాజకీయం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తావించదగిన నాయకులలో కన్నా లక్ష్మీనారాయణ ఒకరన్నారు. ఆయన ఒక కులానికి, ఒక ప్రాంతానికి, ఒక పార్టీకి మాత్రమే చెందిన నాయకుడు కాదని, ప్రజలందరి ఆదరణ పొందిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు.పాత తరానికి చెందిన నాయకుల అనుభవ సంపదను కొత్త తరానికి అందిస్తున్న ఎన్సైక్లోపీడియా లాంటి నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ అని గళ్ళా మాధవి



అభివర్ణించారు. ఆయన రాజకీయ ప్రస్థానం, ప్రజా సేవా దృక్పథం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి గతంలో కన్నా లక్ష్మీనారాయణ కూడా సేవలందించారని, ఆ నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధిగా సేవ చేసే అవకాశం తనకు రావడం ఆయన ఆశీర్వాద ఫలితమేనని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించాలనే సంకల్పంతో తాను పనిచేస్తున్నానన్నారు. కన్నా లక్ష్మీనారాయణ చూపిన మార్గంలోనే ముందుకు సాగుతానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని అనేక అభివృద్ధి పనుల్లో, శిలాఫలకాలపై, ప్రజా మౌలిక వసతుల రూపంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ప్రజాప్రతినిధికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజ సేవలో, ప్రజా సంక్షేమంలో ఆయన చూపిన నిబద్ధతను ఆదర్శంగా తీసుకుని తాము కూడా ప్రజలకు మరింత సేవ చేయాలని భావిస్తున్నామని తెలిపారు. రాజకీయాల్లోనూ ప్రజా సేవలోనూ మరెన్నో సంవత్సరాలు ఆయన తన సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

# జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలి

## డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు




### స్మార్ట్ కిచెన్ సేవలో కెనరా బ్యాంకు సహకారం అభినందనీయం

**కడప,ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**

జిల్లాలో వ్యవసాయం,సూక్ష్మ చిన్న పరిశ్రమలు,మహిళా స్వయం ఉపాధి,ఆహార శుద్ధి రంగాలకు మరింత ప్రోత్సాహం అందించేలా బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ శ్రీధర్ చెరుకూరి సూచించారు.

గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (ణజజ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (ణూ=జ) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ ప్రధాన బ్యాంకుల రీజనల్ మేనేజర్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకులు, ఉద్యానవన,గ్రామీణాభివృద్ధి,వ్యవసాయం తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే జిల్లాలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, మహిళా పారిశ్రామిక వేత్తలు, సూక్ష్మ పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.

జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ.30,610 కోట్ల రుణ ప్రణాళికను నిర్దేశించగా, జూన్ 30 నాటికి రూ.10,819.54 కోట్ల రుణాలు అందించి 35.34 శాతం ప్రగతి సాధించినట్లు సమావేశంలో వెల్లడైందన్నారు. ప్రాధాన్యత రంగానికి నిర్దేశించిన రూ.23,744 కోట్ల లక్ష్యంలో రూ.7,518.41 కోట్లు, వ్యవసాయ రంగంలో రూ.18,816 కోట్ల లక్ష్యానికి రూ.5,686.73 కోట్లు రుణాలుగాఅందించామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల విభాగంలో రూ.4,088 కోట్ల లక్ష్యానికి రూ.1,745.11 కోట్లు రుణాలుగా అందించి 42.68 శాతం ప్రగతి నమోదైందన్నారు.

**ఆహార శుద్ధి రంగంపై ప్రత్యేక దృష్టి**

ప్రధానంగా ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (ృవీఖీవీజు) ద్వారా రైతులు, మహిళా సంఘాలు, చిన్న పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఉద్యానవన శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల సమన్వయంతో ఆహార శుద్ధి పరిశ్రమలకు సంబంధించి ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించి, అర్హులైన వారికి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో 202627 సంవత్సరానికి ృవీఖీవీజు కింద 115 ఖాతాలకు రూ.8.75 కోట్ల రుణ లక్ష్యం కాగా పలువురు ఆశక్తిదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, పోర్టల్‌లో వివరాలను వెంటనే నవీకరించాలని బ్యాంకులకు సూచించారు.

**మహిళా సంఘాలకు రుణాలతో ఉపాధి**

గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానంలో భాగంగా జిల్లాలో 11,485 సంఘాలకు రూ.1,606.09 కోట్ల మేర సూక్ష్మ రుణ ప్రణాళికలురూపొందించగా, 5,975 సంఘాలకు రూ.865.60 కోట్ల రుణాలు మంజూరయ్యాయి. ఇప్పటివరకు 4,976 సంఘాలకు రూ.576.40 కోట్ల రుణాలు పంపిణీ కాగా, 45.53 శాతం ప్రగతి నమోదైందన్నారు. మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాలను ప్రోత్సహించేందుకు 21,736 మంది వ్యాపారవేత్తలకు రూ.305.82 కోట్ల మేర ప్రణాళికలురూపొందించగా, 7,996 మందికి రూ.134.84 కోట్ల రుణాలు మంజూరయ్యాయన్నారు.

**రైతులకు రుణాలు, బీమాపై అవగాహన పెంచాలి**

ఖరీఫ్‌రబీ సీజన్లకు రైతులకు పంట రుణాలు, వ్యవసాయ కాలపరిమితి రుణాలు లక్ష్యాలకు అనుగుణంగా అందించాలని కలెక్టర్ సూచించారు. కౌలు రైతులకు పంట సాగు హక్కు కార్డుల ఆధారంగా రుణ సదుపాయం కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 202627లో స్వల్పకాలిక పంట రుణాల లక్ష్యం రూ.11,630 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.5,780.88 కోట్ల మేర రుణాలు అందించినట్లు తెలిపారు.

**ఆర్థిక అక్షరాస్యతకు విస్తృత కార్యక్రమాలు**

ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, పొదుపు, సామాజిక భద్రతా పథకాలు, స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానం తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను మరింత విస్తృతంగానిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 2026 నాటికి జిల్లాలో 1,282 అవగాహన శిబిరాల ద్వారా 31,733 మందికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించినట్లు సమావేశంలో వివరించారు.

**"స్టార్ట్ అప్ కడప" కు సహకారం అందించాలి**

జిల్లాలో ప్రారంభ దశకు చేరుకున్న "స్టార్ట్ అప్ కడప" ఎంట్రప్రెన్యూర్ కేంద్రం ద్వారా దాదాపు ఏడాదికి 100 వరకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి.ఆయా రంగాల్లో యువతకు నైపుణ్యాలను అందించి ప్రొఫెషనల్ ఎంట్రప్రెన్యూర్లుగా అభివృద్ధి చేసే కార్యక్రమాలపై బ్యాంకర్లు కూడా భాగస్వామ్యం వహించి ఆర్థిక చేయూతను ఇవ్వాలన్నారు.

**స్మార్ట్ కిచెన్ సేవలో కెనరా బ్యాంకు సహకారం అభినందనీయం**

ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల సంక్షేమం కోసం చేపడుతున్న స్మార్ట్ కిచెన్లకు కెనరా బ్యాంకు యాజమాన్యం రెండు ఫుడ్ ట్రక్కులను అందించడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సేవా స్ఫూర్తికి కెనరా బ్యాంకు యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. స్మార్ట్ కిచెన్లు, 'స్టార్టప్ కడప' వంటి వినూత్న కార్యక్రమాలు జిల్లాలో ప్రజలకు మరింత మేలు చేసేలా ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు ఇతర బ్యాంకుల యాజమాన్యాలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు బ్యాంకులు, ప్రైవేటు సంస్థలు, ప్రజలు కలిసి చేయూతనిస్తే.. కడప అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంద న్నారు.కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధిలోభాగస్వాములుగా నిలవడం ప్రతి సంస్థ సామాజిక బాధ్యత అన్నారు. కెనరా బ్యాంకు చూపించిన ఈ స్ఫూర్తిని ఇతర సంస్థలు కూడా ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ముందుగా జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్ధనం డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. ఈ సమావేశంలో యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, కెడిసిసి సీఈఓ రాజమణి, ఎస్బిఐ ఆర్ఎం అబ్దుల్ రావుఫ్, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ ఎలమంద, ఏపిజిబి కడప ఆర్ఎం శ్రీనివాస్ ప్రసాద్, రాజంపేట ఆర్ఎం రాఘవేంద్ర, డిఆర్డీఏ పిడీ రాజ్యలక్ష్మి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, డీఏవో సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఉద్యాన శాఖ జిల్లా అధికారి రవీంద్ర బాబు, అనుబంధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంగుంట స్కూల్ లో జెండా పోల్ నిర్మాణానికి చేయుత నిచ్చిన మెట్టుకూరు కృష్ణారెడ్డి & బ్రదర్స్

**ఆత్మకూరు, ఆగస్టు 13 ((విజన్ ఆంధ్ర) విలేకరి)**



రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ స్ఫూర్తితో, నెల్లూరు డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ్ రెడ్డి ప్రోత్సాహంతో, మెట్టుకూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, ఎన్ఆర్ఐ మెట్టుకూరు శ్రీహరి రెడ్డి సహకారంతో లింగంగుంట గ్రామంలోని మెయిన్ స్కూల్‌లో జాతీయ పతాకం కోసం జెండా పోల్‌ను నిర్మించారు.

జాతీయ పతాకం పట్ల గౌరవం, దేశభక్తి భావాన్ని చాటుతూ మెట్టుకూరు బ్రదర్స్ స్వంత నిధులతో పాఠశాల ఆవరణలో జెండా పోల్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. జాతీయ జెండాను ఎగురవేసే ప్రదేశం గౌరవప్రదంగా, సౌకర్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. ప్రభుత్వంపై ఆధారపడకుండా తమ వంతు సామాజిక బాధ్యతగా పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛందంగా సహకరించడం ద్వారా మెట్టుకూరు బ్రదర్స్ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు జాతీయ పతాకానికి వందనం చేసే సమయంలో ఈ జెండా పోల్ దేశభక్తి స్ఫూర్తికి ప్రతీకగా నిలవనుంది.

జాతీయ జెండా కేవలం ఒక పతాకం మాత్రమే కాదని, అది దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అనే భావనను విద్యార్థుల్లో మరింత బలపరిచేలా ఈ కార్యక్రమం నిలిచింది.

విద్యార్థుల భవిష్యత్తు, పాఠశాలల అభివృద్ధి, సమాజ సంక్షేమం కోసం మెట్టుకూరు బ్రదర్స్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. సొంత నిధులతో ప్రజా అవసరాలకు చేయూతనిస్తూ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మెట్టుకూరు బ్రదర్స్ చొరవకు పలువురు మరియు స్కూల్ యాజమాన్యం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# కదిరి మున్సిపల్ 34వ వార్డు పార్థసారథి కాలనీ నందు ఇంటింటికీ తెలుగుదేశం



**కదిరి, ఆగస్టు 13((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ డోర్ టూ డోర్ కార్యక్రమం లో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తయిన 34వ వార్డు పార్థసారథి కాలనీ లో నిర్వహించిన డోర్ టు డోర్ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకున్న ఎమ్మెల్యే గారు, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లడమే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్,34వ వార్డు నాయకులు నరసింహులు, శ్రీరాములు, గంగిశెట్టి, కిష్టప్ప, కూటమి నాయకులు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎగువపల్లి గంగమ్మ గుడికి రూ.లక్ష విరాళం అందించిన ఎమ్మెల్యే కందికుంట.



**కదిరి, ఆగస్టు 13((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం బూరుగుపల్లి పంచాయతీ పరిధిలోని ఎగువపల్లి గ్రామ గంగమ్మ గుడి అభివృద్ధి కోసం కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ రూ.1,00,000/- విరాళాన్ని అందించారు.ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సూచన మేరకు ఈ విరాళాన్ని ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రెడ్డి భాష చేతుల మీదుగా గ్రామ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ఆలయ అభివృద్ధికి సహకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# పీఎం సూర్య ఘర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

## - అధికారులకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాలు



**పుట్టపర్తి రూరల్, ఆగస్టు 13((విజన్ ఆంధ్ర) విలేకరి)**

- పుట్టపర్తి, కదిరి, హిందూపురానికి 1,600 సోలార్ ఇన్‌స్టాలేషన్ల లక్ష్యం

శ్రీ సత్యసాయి జిల్లాకలెక్టర్ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. పథకం అమలులో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

జిల్లాలో 1,600 సోలార్ ఇన్‌స్టాలేషన్ల లక్ష్యం.

జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,600 సోలార్ ఇన్‌స్టాలేషన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో పుట్టపర్తికి 500, కదిరికి 500, హిందూపురానికి 600 చొప్పున లక్ష్యాలను కేటాయించినట్లు వెల్లడించారు.

ప్రజలకు పథకం ద్వారా లభించే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించి, అర్హులైన కుటుంబాలు సోలార్ విద్యుత్ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

పీఎం కుసుమ్ పథకంపైనా ప్రత్యేక దృష్టి అదేవిధంగా పీఎం కుసుమ్ పథకం అమలును కూడా వేగవంతం చేయాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు.

పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా ప్రజలకు విద్యుత్ ఖర్చుల భారాన్ని తగ్గించడంతో పాటు, సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించేలా పథకాల అమలుపై అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు.

# భారీ స్థాయి జాతీయ జెండాతో నల్లమాడ ప్రధాన వీధులలో తిరంగా ర్యాలీ

### తిరంగా ర్యాలీలో పాల్గొన్న అధికారులు, అధ్యాపకులు,నాయకులు

**నల్లమాడ, ఆగస్టు 13((విజన్ ఆంధ్ర) విలేకరి)**



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండలం నల్లమాడ పురవీధులలో భారీ స్థాయి జాతీయ జెండాను విద్యార్థులు, ఎంపీడీవో, ఎం ఈ ఓ లు అధ్యాపకులు, అధికారులతో"తిరంగా ర్యాలీ"ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

తిరంగా ర్యాలీ ఆశ్రమ పాఠశాల నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగినది, అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి తిరంగా ర్యాలీ ప్రాముఖ్యతను పలువురు వక్తలు వివరించారు. తరువాత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

జాతీయ జెండాలను చేతబూని నిర్వహించిన ఈ ర్యాలీలో ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత మరియు జాతీయ జెండా పట్ల గౌరవ భావాన్ని పెంపొందించేలా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ , పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డీ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు /ప్రిన్సిపాళ్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ర్యాలీని జాతీయ జెండా విశిష్టతను తెలియజేస్తూ, దేశభక్తి మరియు జాతీయ సమైక్యతను చాటుతూ నిర్వహించిన తిరంగా ర్యాలీ విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంపీడీవో దేశంగారి అంజినప్ప, ఎంఈఓ లు.. 1,పి యుగంధర్ రెడ్డి,2 సురేష్ బాబు, ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు దాదాసాబ్, రవిచంద్ర రెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కనుముక్కల లక్ష్మన్న, సి ఆర్ ఎం పిలు నాగరాజు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "హర్ ఘర్ తిరంగా"బైక్ ర్యాలీలో పాల్గొన్న టిడిపి ఇన్చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు, ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా బద్వేలు మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం"హర్ ఘర్ తిరంగా"బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ & డీసీసీబీ బ్యాంకు చైర్మన్ శ్రీమంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆర్డీవో&స్పెషల్ ఆఫీసర్ ఎ.చంద్ర మోహన్ బద్వేలు మున్సిపల్ కమీషనర్ యం.కృష్ణ, బద్వేలు తహసీల్దార్ తిరుమల బాబు, మున్సిపల్ మేనేజర్ బి.హరనాథ్ ఇతర శాఖల ఉన్నత అధికారులు,వార్డు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ బద్వేల్ పట్టణంలోని ప్రధాన పురవీధుల మీదుగా కొనసాగింది. జాతీయ జెండా పట్ల గౌరవం, దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ "హర్ ఘర్ తిరంగా"కార్యక్రమం యొక్క సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు



# హోమ్ గార్డుల ఆదర్శం పదవీ విరమణ పొందిన హోమ్ గార్డుకు రూ.3,98,310 ఆర్థిక సాయం



- జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ చేతుల మీదుగా అందచేత
- హోమ్ గార్డుల ఐకమత్యాన్ని అభినందించిన జిల్లా ఎస్.పి

**కడప, ఆగస్టు13 (విజన్ ఆంధ్ర)**

మానవత్వం, ఐకమత్యం కేవలం మాటల్లోనే కాదని జిల్లాలోని హోమ్ గార్డులు నిరూపించారు. తమతో కలిసి విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హోమ్ గార్డుకు అండగా నిలబడి అభినందనలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే లో మైదుకూరు డి.ఎస్.పి కార్యాలయంలో హోమ్ గార్డుగా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల పి.నరసింహులు ( హెచ్.జి 177) పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పి.నరసింహులు కు తమ వంతు సాయం అందించేందుకు జిల్లాలోని హోమ్ గార్డులందరూ ముందుకు వచ్చారు. స్వచ్ఛందంగా ఒకరోజు వేతనాన్ని వితరణగా ఇచ్చి పోగు చేసి రూ.3,98,310 సేకరించారు.ఈ ఆర్థిక సాయాన్ని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ చేతుల మీదుగా రూ.3,98,310 చెక్కును ఎస్.నూర్ అహమ్మద్ కు అందచేశారు.ఈ సందర్భంగా హోమ్ గార్డుల ఐకమత్యాన్ని, వారి గొప్ప మనసును జిల్లా ఎస్.పి ప్రత్యేకంగాఅభినందించారుపదవీ విరమణ పొందిన హోమ్ గార్డు ఎస్. నూర్ అహమ్మద్ కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ ఎ.శివరాముడు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి నేత డా,, కొంకుల రాంబాబు జన్మదిన వేడుకలు







**బద్వేలు, ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర)**

బద్వేలు పట్టణంలోని సీనియర్ టిడిపి నేత డా,, కొంకుల రాంబాబు 50 వ జన్మదిన వేడుకలను పట్టణంలోని తన నివాస గృహంలో గురువారం ఉదయం స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యుల మధ్య అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు ఈ జన్మదిన వేడుకల్లో బద్వేలు పట్టణంలోని యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జన్మదిన వేడుకల సందర్భంగా భారీ ఎత్తున టపాసులు పేలుస్తూ డప్పు వాయిద్యాలతో సందడి చేశారు ఈ సందర్భంగా పట్టణంలోనీ 4 రోడ్ల కూడలిలో కూడా టపాసులు పేలుస్తూ పేద ప్రజలకు అన్నదానం చేశారు అనంతరం తెలుగు గంగ కాలనీలోని అనాథ వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు ఈ సందర్భంగా డా,, కొంకుల రాంబాబు మాట్లాడుతూ ఈరోజు నా యొక్క జన్మదినం సందర్భంగా ఇంతమంది నా మిత్రులు, సహచరులు, బంధువులు, శ్రేయోభిలాషులు, వచ్చి నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు ఈ జన్మ దిన కార్యక్రమంలో జనసేన నాయకులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, దద్దం నాగార్జున, సుబ్బారావు, చంద్రశేఖర్ రెడ్డి, ప్రజా రాజధాని ఎడిటర్ నాగేంద్ల. వెంకటసుబ్బారెడ్డి, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పెన్నాహోబిలంలో వేలంపాటకు భారీ స్పందన

- టెంకాయల విక్రయం వేలంపాటకు రూ.45,24,000
- కొబ్బరి చిప్పల వేలంపాటకు రూ.15,10,000 లు భారీ ఆదాయం
- ఆలయ ఈవో రమేష్ బాబు



**ఉరవకొండ , ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర):**

దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్ రేగటి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలో ఉన్న పెన్నహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో 2026 -2027 సంవత్సరానికి సంబంధించి నూతనంగా టెంకాయలను విక్రయించి కొరకు అదేవిధంగా కొబ్బరి చిప్పలను తీసుకునే హక్కు కొరకు బహిరంగ వేలం పాటను నిర్వహించారు. ముందుగా ఈ టెంకాయల విక్రయం వేలం పాటకు 14 మంది డిపాజిట్ కట్టి వేలంపాటలో పాల్గొనగా వేలంపాట 14 మంది సభ్యుల మధ్య పోరా హోరీగా జరగడంతో ప్రొద్దుటూరు ప్రాంతానికి చెందిన చెన్నకేశవులు దాదాపు 45 లక్షల 24 వేల రూపాయలకు వేలం పాటను కైవసం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా కొబ్బరి చిప్పల వేలంపాటకు 13 మంది డిపాజిట్ కట్టగా వేలంపాటలో ఏడు మంది పాల్గొనగా అందులో ప్రొద్దుటూరు ప్రాంతానికి చెందిన ప్రసాద్ దాదాపు 15 లక్షల పదివేల రూపాయలకు వేలం ను దక్కించుకున్నారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు జక్కిరెడ్డి రమేష్ బాబు లు మాట్లాడుతూ గత వేలంపాటతో పోలిస్తే ఈసారి వేలంపాటకు భారీ ఎత్తున ఆలయానికి ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. టెంకాయల విక్రయం కొరకు వేలం పాట పాడగా గత వేలంతో పోలిస్తే ఈసారి 20 లక్షల నలభై నాలుగు వేల రూపాయలు ఎక్కువ ఆదాయం వచ్చిందని , అలాగే కొబ్బరి చిప్పల హక్కు కొరకు వేలంపాటలు నిర్వహించగా గత వేలంతో పోలిస్తే ఈ వేలం ద్వారా ఎనిమిది లక్షల 25 వేల రూపాయలు ఎక్కువ ఆదాయం ఆలయానికి సమకూరిందని అధికారులు స్పష్టం చేశారు. వేలం ను దక్కించుకున్న హక్కుదారులు కచ్చితంగా ఆలయ నియమ నిబంధనలకు లోబడి కార్యకలాపాలు నిర్వహించుకోవాలని లేనిపక్షంలో భక్తుల ద్వారా ఫిర్యాదులు వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టెంకాయల విక్రయ వేలం చెన్నకేశవులు సొంతం



**అనంతపురం ఆగస్టు 13 (విజన్ ఆంధ్ర) :**

ఉరవకొండ మండలంలోని పెన్నాహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం ఆలయ అధికారుల ఆధ్వర్యంలో టెంకాయల విక్రయం కొరకు వేలం పాటల నిర్వహించగా ప్రొద్దుటూరు ప్రాంతానికి చెందిన చెన్నకేశవులు 45 లక్షల 24 వేల రూపాయలకు టెంకాయల విక్రయం హక్కును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ వేలం పాటకు దాదాపు 14 మంది డిపాజిట్ కట్టి అందులో 9 మంది వేలం పాటలో పాల్గొనగా వారందరికంటే చెన్నకేశవులు భారీ వ్యయం వెచ్చించడంతో వేలంపాట ఆయనకు ఖరారు అయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నకేశవులకు ఆలయ అధికారులు తోటి వేలంపాట లో పాల్గొన్న వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సందర్భంగా చెన్న కేశవులు మాట్లాడుతూ తాను ఈ వేలంపాటను తప్పించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని దేవాదాయ ధర్మదాయ శాఖ నియమ నిబంధనలకు లోబడి నడుచుకుంటామని చెన్నకేశవులు స్పష్టం చేశారు.

# పుట్టపర్తిలో ఘనంగా “హర్ ఘర్ తిరంగా” ర్యాలీ
















**దేశభక్తి నినాదాలతో మార్మోగిన పుట్టపర్తి వీధులు**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**పుట్టపర్తి,ఆగస్టు,13((విజన్ ఆంధ్ర) ప్రత్యేక ప్రతినిధి)**

దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సార్వభౌమత్వం పట్ల ప్రజల్లో స్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో గురువారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.

పుట్టపర్తిలోని సత్యమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ర్యాలీలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,ఆర్డీఓ సువర్ణ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఫైరోజా బేగం , ఐసిడిఎస్ పిడి ప్రమీల,డిఆర్డిఎ పిడి నరసయ్య తో పాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభం నుంచి ముగింపు వరకు దేశభక్తి, జాతీయ భావం ఉట్టిపడేలా సాగింది. చిన్నారులు, విద్యార్థులు చేతుల్లో జాతీయ పతాకాలను పట్టుకుని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ మధ్యలో విద్యార్థులు, చిన్నారులు “వందే మాతరం”, “భారత్ మాతాకీ జై” వంటి దేశభక్తి నినాదాలతో పుట్టపర్తి ప్రధాన వీధులను మార్మోగించారు. వారి ఉత్సాహం, దేశభక్తి ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరిలోనూ జాతీయ స్ఫూర్తిని నింపింది.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా దేశభక్తి భావనను మరింత బలోపేతం చేయడంతో పాటు, జాతీయ జెండా పట్ల గౌరవం, జాతీయ ఐక్యత, దేశ సమగ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై జాతీయ పతాకాన్ని గౌరవంగా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు.ర్యాలీ ముగిసిన అనంతరం పాల్గొన్న అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, చిన్నారులు మరియు ఇతరులు కలిసి “హర్ ఘర్ తిరంగా” ప్రతిజ్ఞను స్వీకరించారు. జాతీయ పతాక గౌరవాన్ని కాపాడుతూ, దేశ ఐక్యత మరియు సమగ్రతను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా “ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ప్రతి హృదయంలో దేశభక్తి” అనే సందేశం ప్రజల్లోకి బలంగా వెళ్లింది. అధికారులు, విద్యార్థులు, చిన్నారులు సమన్వయంతో నిర్వహించిన ఈ ర్యాలీ పుట్టపర్తిలో దేశభక్తి, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచింది.

# మెడికుర్తి లో వైద్య శిబిరం

**మేడికుర్తి, ఆగస్టు 13((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**

మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలోనందు వైద్య శిబిరంను పీహెచ్ సి :మెడికుర్తి డాక్టర్.. లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగినది ఆరోగ్య పరిరక్షణ మరియు ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న లక్ష్మి మాట్లాడుతూ యుక్త వయసులో ఉన్న ఆడపిల్లలు వ్యక్తిగత పరిశుభ్రం పాటించాలని మరియు మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని అందరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని తెలియజేశారు



హెల్త్ సూపర్వైజర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు.

వైద్య శిబిరంలో విద్యార్థినులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్తపోటు, రక్తహీనత, పోషకాహార లోపాలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలపై వైద్యులు సలహాలు అందించారు. అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలు మరియు చికిత్సల కోసం సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సూపర్వైజర్ సుధాకర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం, వ్యాయామం మరియు ఆరోగ్యకర జీవనశైలి యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో MJPAPBCWR ప్రిన్సిపల్ సోమశేఖర్ మరియు కళాశాల సిబ్బంది మరియు మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ ఉషశ్రీ కళాశాల సిబ్బంది మరియు హెల్త్ సూపర్వైజర్ సుధాకర్ గిరిజమ్మ MLHP సైరబాను, ఎ ఎన్ ఎం.రమాదేవి ఆశాలు రెడ్డమ్మ,ధనలక్ష్మి పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల సదస్సుకు జాయింట్ కలెక్టర్‌కు ఆహ్వానం

**పుట్టపర్తి,ఆగస్టు,13((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**

సెప్టెంబర్ నెల 12, 13 తేదీల్లో పుట్టపర్తి వేదికగా నిర్వహించనున్న జాతీయ వినియోగదారుల సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారికి ఆహ్వానం అందింది. గురువారం కలెక్టరేట్‌లో రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (CAPCO) చైర్మన్ జి. సురేష్ కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం జాయింట్ కలెక్టర్‌ను కలసి ఆహ్వాన పత్రికను అందజేసింది.రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (CAPCO), జాతీయ వినియోగదారుల సంఘాల సమాఖ్య (CCC)ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి గారిని కలిసిన ప్రతినిధులు, ఆయనను కూడా సదస్సుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ జాతీయ స్థాయి సదస్సుకు పౌర సరఫరాల శాఖ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వినియోగదారుల హక్కులు,



బాధ్యతలు, నాణ్యతా ప్రమాణాలు మరియు వినియోగదారుల పరిరక్షణ చట్టాలపై దేశవ్యాప్తంగా చైతన్యం తేవడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు హాజరవుతారని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ అన్నదాత రామిరెడ్డి, CAPCO సభ్యులు చిన్న తంబి చిన్నప్ప, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పళ్లెం జనార్ధన్, ధర్మవరం మండల జనరల్ సెక్రటరీ గుర్రం వేణుగోపాల్, ఉపాధ్యక్షులు యజ్ఞన్న, బుక్కపట్నం మండల అధ్యక్షులు ఎం. లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ మహమ్మద్ రఫీ, సభ్యులు ఆవుల విష్ణు, యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాల కోసం ‘కర్షక’ యాప్ ఆధునిక సాంకేతికతతో వ్యవసాయానికి కొత్త దిశ:ఎమ్మెల్యే

**కదిరి,ఆగస్టు 13((విజన్ ఆంధ్ర) ప్రతినిధి)**

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని హిందూపురం రోడ్డులో ఉన్న వాయిస్ ఆఫ్ సిటిజన్ కార్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాంకేతికతను వినియోగిస్తూ రైతుల ప్రయోజనాల కోసం అందుబాటులోకి తీసుకురానున్న ‘కర్షక’ యాప్‌పై కదిరి నియోజకవర్గ వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ గ

పాల్గొని ‘కర్షక’ యాప్ ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయడం, పంటలకు వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించడం, పంట నష్టాలను నివారించేందుకు అవసరమైన సూచనలు అందించడం, పంట దిగుబడిని పెంచే విధంగా రైతులకు శాస్త్రీయ సలహాలు అందించడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడం ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

రైతు సంక్షేమమే లక్ష్యంగా... ఆధునిక సాంకేతికతతో కదిరి రైతాంగానికి మరింత అండగా నిలుస్తామని ఎమ్మెల్యే కందికుంట పేర్కొన్నారు.



The imprint line should be printed legibly as Printed by Published by JAKKULA NARENDER on behalf of JAKKULA NARENDER, printed at and published at 76-6-01 BHATSING ROAD CHATIYNA APTS NEAR SWATHI CENTER BHAVANIPURAM VIJAYAWADA editor JAKKULA NARENDER.